


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 06 ఆగస్టు 2025

పేజీలు 13


# బరి తెగింపు..





### వివాహిత మృతిపై అనేక అనుమానాలు

**అనుమతులు లేకుండా శస్త్ర చికిత్స చేయడంపై సర్వత్రా విమర్శలు**

**నివేదికలు అందించామని వైద్య ఆరోగ్యశాఖ అధికారుల వెల్లడి**

### గతంలో కనీస చర్యలు లేకపోవడంతో భయం లేని వ్యవహారం

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

నగరంలోని శ్రీకర ప్రైవేట్ ఆసుపత్రిలో బుక్కరాయసముద్రం మండలం చెదుళ్ల గ్రామానికి చెందిన రాధిక అనే వివాహిత మృతి పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత వైద్యుడు కనీస అర్హత లేకున్నా... బరి తెగింపుతో గర్భిణీ మృతికి పూర్తిగా కారకుడయ్యా డని అటు వైద్య విభాగంలో, ఇటు సామాన్య ప్రజలలో తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో లావణ్య ఆసుపత్రి పేరిట ఓ వివాహితకు వచ్చి రాని వైద్యం చేయడంతో ఆమె అనారోగ్యం పాలైన సంఘటన చోటుచేసుకున్న నేపథ్యంలో గతంలో ఆయనపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

మిగతా 3లో



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

**జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్..**

పుట్టపర్తి, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేసి అంగరంగ వైభవంగా నిర్వహించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరగనున్న వేడుకల సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, పరేడ్ గ్రౌండ్‌లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే వేడుకల్లో జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బారికేడింగ్, వైట్ వాష్ తదితర ఏర్పాట్లను చేయాలని ఆర్అండ్బి అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికా రులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని పుట్టపర్తి మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు.

మిగతా 3లో



## డ్రోన్ సాయంతో తనిఖీలు..

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని బస్టాండ్ మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాలను, డ్రోన్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో డ్రోన్ ఆపరేటర్‌గా 3 టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ గారు పాల్గొన్నారు. డ్రోన్ ద్వారా ప్రాంతాన్ని పూర్తిగా పరిశీలించగా, తనిఖీ సమయంలో ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనబడలేదు. అనంతపురం పట్టణంలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, వినియోగాన్ని నిరోధించేందుకు ఈ తనిఖీ భాగంగా చేపట్టబడింది. ఇటువంటి ఆధునిక సాంకేతిక పద్ధతుల వినియోగంతో, పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగించబడుతుంది.



**నెగిటివ్ ఫీడ్ బ్యాక్ ఉన్న మండలాలను గుర్తించి**

## ఎంపీడీవోలకు, డిప్యూటీ ఎంపీడీవోలకు మెమో జారీ..

**ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ**

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మంగళవారం సాయంత్రం కలెక్టరే ట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పంచాయతీ సెక్టార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్, తదితర అంశాలపై డిపిఓ, డిఎల్‌డిఓలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఈవో ఆర్డీలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లాలో కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామ, వార్డు సచివాలయలకు సంబంధించిన అంశాలలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించ కుండా పారదర్శకంగా ప్రాధాన్యత కల్పించి పెండింగ్ లేకుండా వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సిటిజన్ ఫీడ్ బ్యాక్ ను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఆయా సచివాలయాల్లో దీనికి సంబంధించిన క్యూఆర్ కోడ్ పెట్టాలని ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని

మిగతా 2లో

## అట్టహాసంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జన్మదిన వేడుకలు

మిగతా 4లో



**ప్రజలకు ఇబ్బంది లేనిచోటుకు బయో మైనింగ్ వ్యర్థాలను తరలించండి**

నగర మేయర్ మహమ్మద్ వసీం

04




## ప్రజల చేతిలోనే ప్రభుత్వ కార్యక్రమం

### ఎంపీడీఓ భాస్కర్



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రజల చేతిలో ప్రభుత్వం కార్యక్రమం ఒక్క వాట్సాఫ్ 9552300009 నెంబర్ తో 200కి పైగా సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఎంపీడీఓ భాస్కర్ ,ఏపీఓ భాగ్యలక్ష్మి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన మిత్ర వాట్సాఫ్ యాప్ గురించి సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజలు ఇంటివద్ద నుంచే వారి సమస్యలను వాట్సాఫ్ నెంబర్ కు సెండ్ చేసి పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి తిప్పేస్వామి, ఉపాధిహామి సిబ్బంది, పంచాయితీ కార్మికులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయపల్లి, వ్యాసాపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రతి రైతు ఖరీఫ్ సీజన్లో భాగంగా సాగుచేసిన పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మంగళవారం మండలంలోని రాయపల్లి, వ్యాసాపురం గ్రామాల్లో ఏవో రామకృష్ణుడు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, పంటల భీమా గురించి రైతులకు అవగాహన కల్పించారు. పంట పొలాలను సందర్శించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ పంట నమోదును పరిశీలించారు. ఇప్పటివరకు మండలంలోని పలు గ్రామాల్లో 1210 ఎకరాలలో ఈ పంట నమోదు జరిగినట్లు తెలిపారు. ఈ నెల 13వ తారీకు లోపు భీమా ప్రీమియం చెల్లించాలని గుర్తు చేశారు. కౌలు రైతులు వీఆర్వో నుంచి కౌలు రైతు గుర్తింపు కార్డు తీసుకోవాలని, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద అక్టోబర్ నెలలో నగదు తమ ఖాతాలకు జమ అవుతుందని గుర్తు చేశారు. డ్రోన్ పథకంపూర్తి ధర రూ.9లక్షల80వేలు, సబ్సిడీ రూ.7,80,000లు మినహాయిస్తే రైతు రూ.2లక్షలు చెల్లించాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని గుర్తు చేశారు. ఏఈఓ వెంకటనారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది కవిత, గంగాధర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో భారీ వర్షం

### జిల్లాలోనే అత్యధిక వర్షపాతం నమోదు

### నేలకూలిన మట్టి మిద్దె

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలో సోమవారం రాత్రి అతి భారీ వర్షం కురిసింది. అనంతపురం జిల్లాలోనే బెలుగుప్ప మండలంలో 90.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది, భారీ వర్షం కురవడంతో, చెరువులు వాగులు, వంకలు నీటితో నిండి కలకలాడుతున్నాయి. బెలుగుప్ప వంక పారింది, అలాగే నాగుల చెరువు 80శాతం నిండింది, కొన్నిపొలాలు, మొక్కజొన్న పంట నీటి మునగాయి దాదాపు నెల నుంచి వర్షం లేకపోవడంతో రైతులు ఆకాశం వైపు చూసే సమయంలో బెలుగుప్ప మండలంలో వర్షం కురవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలో అత్యధిక వర్షం కురవడంతో రైతుల హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎస్సీ కాలనీకి చెందిన సువర్ణమ్మ, మల్లి కి చెందిన మట్టిమిద్ది సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి నేల కూలింది. శబ్దం రాగానే సువర్ణమ్మ బయటికి రావడంతో పెద్ద ప్రమాదమే తప్పింది, ఇల్లు నేలకూలడంతో ఇంటిలోని బీరువా, బట్టలు, తిండి గింజలు దాదాపు 50 రూపాయల వరకు నష్టపోయామని దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ కోతకు గురైన ఇళ్లల్లో ప్రజలు ఉండరాదని, వర్షాలు కురుస్తున్న వేళ అప్రమత్తంగా ఉండి మొదటి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు.



నెగిటివ్ ఫీడ్ బ్యాక్ ఉన్న మండలాలను గుర్తించి

## ఎంపీడీవోలకు, డిప్యూటీ ఎంపీడీవోలకు మెమో జారీ...

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. ప్రతిరోజు ఈఅంశాలపై పురోగతిని సాధించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో సరిగా విధులు నిర్వర్తించని వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్చరికను జారీ చేశారు. అలాగే నెగటివ్ ఫీడ్ బ్యాక్ ఉన్న మండలాలను గుర్తించి ఆయా ఎంపీడీవోలకు డిప్యూటీ ఎంపీడీవోలకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు ఇలాంటి ఫీడ్బ్యాక్ ఉన్న మండలాల పై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా తల్లికి వందనం, ఈకేవైసీ సంబంధించి మదర్ మరియు చైల్డ్ ఈ కేవైసీ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని, తల్లికి వందనం గ్రీవెన్స్ పెండింగ్లో ఉన్న వాటిని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఏపీ సేవా సర్వీసెస్ డాష్ బోర్డు మనమిత్ర క్యాంపెయిన్ లో పెండింగ్ పనులను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిటిజన్ ఈ కేవైసీ ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా పెండింగ్ ను కూడా వేగంగా చేపట్టాలని, సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ కచ్చితంగా 100% నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హౌసింగ్ ద్వారా గృహప్రవేశాల ప్రక్రియతో పాటు స్వమిత్ర గ్రామసభల నిర్వహణ తదితర వాటి అమలులో పెండింగ్ ఉన్న మండలాల్లో పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఎస్ డబ్ల్యు పిసి షెడ్లనుఅన్నిచోట్ల పనిచేస్తున్నాయా లేదా గుర్తించేవిధంగాఅని క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని షెడ్లు లేని గ్రామాల్లో వాటిని ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టిని సారించాలని తెలిపారు. ప్రభుత్వం అయ్యే ఆర్ ఎస్ కాల్స్ ద్వారా సేవలు గురించి ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ స్వీకరించే అంశంలో నిర్లక్ష్యం చేయరాదని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటి చెత్తసేకరణలోపలుమండలాల్లో చాలా వరకు ఎక్కువగా నెగటివ్ రావడం జరిగిందని భవిష్యత్తులో అలాంటివి జరగకుండాచర్యలుతీసుకోవాలని ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు..

## సుంకుల పరమేశ్వరికి ప్రత్యేక పూజలు



పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని గజరాంపల్లి గ్రామం లో వెలసిన సుంకుల పరమేశ్వరి అమ్మవారికి మంగళవారం బీజేపీ జిల్లా నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర కుమార్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు చౌహాన్ రంజిత్ నాయక్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు శివ కుమార్, యువ మోర్చా జిల్లా నాయకులు తేజేశ్వర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు చౌహాన్ అంజి నాయక్ అమ్మవారిని దర్శించుకొని విశేష పూజలు చేప ట్టారు. అర్చకులు సుధాకర్ స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## ఆగస్టు 18న జిల్లా స్థాయి యోగా టోర్నమెంట్ కమ్ సెలక్షన్

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఆగస్టు 18వ తేదీన అనంతపూర్ జిల్లా స్థాయి యోగా టోర్నమెంట్ కమ్ సెలక్షన్ గుంతకల్లు పట్టణంలోని మాంటిసోరి హై స్కూల్ నందు యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు అనంతపూర్ యోగ సంఘం జిల్లా కార్యదర్శి ఎం మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలను 8-10, 10-12, 12-14, 14-16, 16-18, 18-21, 21-25, 25-30, 30-35, 35-45, 45సంవత్సరాల పైబడిన వారికి బాల బాలికల స్త్రీ, పురుషుల విభాగంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు చివరి వారంలో వెస్ట్ గోదావరి జిల్లా వేదికగా జరగబోయే 50వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సీనియర్ బాలబాలికల విభాగంలో అనంతపూర్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 50రూపాయల ప్రవేశస్తులతో నేరుగా హాజరు కావచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు 9398014919, 9590633388 ఫోన్ నెంబర్ లకు సంప్రదించవచ్చు అన్నారు.

## పిల్లల్లో నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ పంపిణీ

### వైద్యాధికారి డాక్టర్ పావని



ఉరవకొండ, మేజర్ న్యూస్ : బడి పిల్లల్లో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి మంగళవారం నులిపురుగుల నివారణ దినోత్సవ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ ఈ నెల ఆగస్టు 12వ తేదీన అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మాత్రలను ప్రతి ఒక్కరూ వేయించుకోవాలని సూచించారు. ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత పిల్లలు నమిలి, లేదా చప్పరించి మింగాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఆశాలు, ఏ ఎన్ ఎం, సిహెచ్ ఓలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఖాళీ సీట్లకు నేరుగా అడ్మిషన్లు

### ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే. జయలక్ష్మి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-2026 సంవత్సరమునకుగాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ఉమ్మడి జిల్లాలలో ఆర్ట్స్ గ్రూపులలో ( సిఈసి, హెచ్ ఇ సి, సీఈసీ) అమ్మాయిలకు, బాలురకు (బైపీసీ) కాలసముద్రం, కనేకల్ , మలుగూరు కళాశాలలో ఖాళీలు ఉన్నాయని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే. జయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 పదవ తరగతి పాసైన విద్యార్థులు అర్హులని, ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు ఉరవకొండ, నల్లమాడ , బ్రహ్మ సముద్రం, బాలురకు కళసముద్రం, కనేకల్, మలుగూరు కళాశాలలకు వెళ్ళి పాఠశాల ప్రిన్సిపల్ ను ఒరిజినల్ సర్టిఫికెట్ తో సంప్రదించాలని డిసిఓ తెలిపారు.

## ఎస్జేపీ స్కూల్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని ఎస్జేపీ స్కూల్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ జె పద్మావతి మాట్లాడుతూ అమ్మ పాలు అమృతం కన్నా విలువైనవి, బిడ్డ మెదడు అభివృద్ధికి, రోగ నిరోధక శక్తి పెంచడానికి, కేవలం బిడ్డకు 6 నెలలు వచ్చే వరకు తల్లి పాలు మాత్రమే పట్టించాలని, పరిశుభ్రత పాటించాలని, వ్యాధి నిరోధక టీకాలు నిర్దేశ సమయంలో వేయించాలని, తల్లి ఎక్కువ పౌష్టికాహారం తినాలి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి తల్లులు, గర్భవతులు, బాలింతలు హాజరయ్యారు.

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తక్షణమే తగ్గించాలి

### స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకట్ రాముడు యాదవ్ అధ్వర్యంలో రాష్ట్ర సమితి మేరకు సిపిఐ నాయకులతో కలిసి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూటూరు మహమ్మద్ రఫీ, వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15.485 కోట్లు ప్రజలపై భారం మోపి సామాన్యుల నడ్డి విరిచిందన్నారు. అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాల ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమిప్రభుత్వము ఏడాది కాలంలో 4సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, సిపిఐ సీనియర్ నాయకులు ఓబిరెడ్డి, గరిడి శివన్న నబి రసూల్ పట్టణ కార్యదర్శి కుల్లాయి రెడ్డి, చేనేత మండల కార్యదర్శి బందారు రాఘవ కేశవ రాయునిపేట రామసుబ్బారెడ్డి సిపిఎం మోహన్, సిపిఐ నాయకులు సుబ్బారావు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆహ్వాన పత్రికలు, ప్రోటోకాల్ అంశాలపై జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్ళను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, జల వనరుల శాఖ, వ్యవసాయము, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, డియంహెచ్ఓ, ఆప్కో, చేనేత, తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి శకటాలను ఏర్పాటు చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశిస్తూ ఇందుకు డ్వామా పిడి, జిఎస్డబ్ల్యూఎస్ నోడల్ అధికారులను ఓవర్ అల్ ఇంఛార్జి గా నియమించారు. ఉదయం పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీడిసిఎల్ అధికారిని ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయ మానంగా తీర్చిదిద్దాలన్నారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీసుల మార్చ్ ఫాస్ట్ లో ఎన్సిసి కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా అత్యంత జాగ్రత్తగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, స్థానిక ఆర్డీవో సువర్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# బరి తెగింపు...

▸▸ మొదటి పేజీ తరువాయి

కానీ అప్పటి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా అతనిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం మెడికల్ కళాశాల పరిధిలో సదరు వైద్యుడు ఉండడంతో ఎలాంటి చర్యలకు పాల్పడకుండా అప్పటి ప్రిన్సిపల్ చూసి చూడనట్లుగా వ్యవహరిం చడం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆనాడు చర్యలు చేపట్టి ఉంటే నేడు ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉండేది కాదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేవలం తన నిర్లక్ష్యపు వైద్య వ్యవహారం అదే విధంగా బరితెగింపు వ్యవహారంతో అమాయకురా లైన అభాగ్యురాలైన వివాహిత గర్భిణిని పొట్టన పెట్టుకున్నాడని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి వైద్య ఆరోగ్య శఖ అధికారులు కూడా కనీస అవగాహన లేకుండా కేవలం తన స్వార్థ వ్యవహారంతో ఇలాంటి చర్యలకు పాల్పడి గర్భిణీ ప్రాణాలను తీశారంటూ తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి నగరంలోని డిఈఐసి లో సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బందితో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. గర్భిణీ మృతికి సంబంధించి ఆయా పీహెచ్సీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వైద్య అధికారులు వైద్య సిబ్బందితో ఆమె మాట్లాడారు. ఈ అంశానికి సంబంధించి జరిగిన నష్టం పై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆమె స్పష్టం చేశారు.

## నేటి తెలుగు దినపత్రిక సూర్య ఎఫెక్ట్.

## గుత్తి దస్తగిరిపై గొడవ చేసిన ఘటనపై

**వరుస కథనాలు ప్రచురించిన నేటి తెలుగు దినపత్రిక సూర్య, కథనాలతో కేసు నమోదు చేసిన పోలీసులు, పూర్తిస్థాయిలో దర్యాప్తు.**

**ఈ నెల 2వ తేదీ, 175/ 2025 గా కేసు నమోదు చేసిన పోలీసులు.**

**సుబ్బయ్య అనే వ్యక్తితో పాటు గొడవలో పాల్గొన్న మొత్తం 20 మందిపై కేసు నమోదు...**

**సమగ్ర దర్యాప్తు చేపట్టి చట్టపరంగా గట్టి చర్యలకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా ఎస్పి..**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** గుత్తిలో,దస్తగిరి– సుబ్బయ్యల మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీల కారణంగానే ఈ ఘటన జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి. గుత్తి పట్టణానికి చెందిన దస్తగిరి తన అవసరాల నిమిత్తం సుబ్బయ్య అనే వ్యాపారితో సుమారు రూ.37 లక్షలు తీసుకుని తన ఇళ్లు మరియు ఖాళీ స్థలాన్ని ఈ ఏడాది ఏప్రిల్ లో రిజిష్టర్ చేయించాడు. సదరు ఇంటిని ఖాళీ చేయమని సుబ్బయ్య కోరగా... తనకు మూడు సంవత్సరాల టైం కావాలని దస్తగిరి చెప్పడంతో ఇద్దరి మధ్య వివాదం నెలకొంది. ఈనేపథ్యంలో సుబ్బయ్య తనతో పాటు మరి కొందరు గుత్తి టౌన్ , పరిసర గ్రామాలకు చెందిన వ్యక్తులను తీసికెళ్లి దస్తగిరిపై దాడి చేయడమే కాకుండా బలవంతంగా ఇళ్లు ఖాళీ చేయించాడు. ఈ మేరకు దస్తగిరి మూడ్రోజుల కిందట ఫిర్యాదు చేయడంతో ఈనెల 2 వ తేదీ సుబ్బయ్యతో కలిపి మొత్తం 20 మందిపై కేసు నమోదు చేశామని గుత్తి సి.ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి చట్టపరమైన గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పి

## వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి– అనంతపురం రోడ్డు రావి వెంకటాంపల్లి గ్రామము దగ్గరలో నూతనంగా నిర్మిస్తున్న కమ్మ భవనము వద్ద సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనము ఢీ కొట్టగా గుర్తు తెలియని వ్యక్తి రక్తగాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినాడు. సదరు వ్యక్తి యొక్క ఆచూకీ తెలిసినచో ఈ క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుపవలెను. తాడిపత్రి రూరల్ CI :– 9440796863, తాడిపత్రి రూరల్ SI :– 9346917081

## పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని తనికి చేసిన డి యం హెచ్ ఓ డా. ఈ బి దేవి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి అనంతపురం పట్టణం లోని రెండో రోడ్డు పట్టణ ఆరోగ్య కేంద్రం ను అకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆషాడే గురించి, ఆశ యాప్, ఈ హెచ్ ఆర్, ల్యాబ్ టెస్ట్ లు, ఫార్మసీ విభాగాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ వచ్చిన పేషెంట్లకు సకాలంలో వైద్య సేవలు అందిస్తూ ఈ హెచ్ ఆర్ ని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే పట్టణ ఆరోగ్య కేంద్రం లో అందించవలసిన అన్ని వైద్య సేవలను అంకిత భావంతో అందించాలని పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కావ్య చౌదరి కి, పట్టణ ఆరోగ్యకేంద్రం సిబ్బంది కి మరియు ఆశా వర్కర్లు కు తగు ఆదేశాలు ఇచ్చారు.

# పిల్లలకు సకాలంలో అన్ని టీకాలు వేయించండి

డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్నిచోట్ల పిల్లలకు సకాలంలో అన్ని టీకాలు వేసేలా ఆశాలు, ఏఎన్ఎంలు తమ వంతు విధులు నిర్వహించాలని వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. మంగళవారం వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు ఆశా డే సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి మాట్లాడుతూ ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో గడపగడపకు వెళ్లి ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు శ్రేయస్కరమని గర్భవతుల్లో అవగాహన పెంచాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించి, ముర్రుపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని గర్భవతులు, బాలింతలకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా వంటిది

తల్లిపాల వారోత్సవంలో సీడీపీఓ ఏఎల్.పద్మావతి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల మొదటి టీకా లాగా పనిచేస్తుందని సీడీపీఓ ఏఎల్ పద్మావతి అన్నారు. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ ఆధ్వరంలో మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం నిర్వహించిన తల్లపాల వారోత్స వంలో ఆమెతో పాటు గ్రామ సర్పంచ్ దురుగమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులు, బాలింతలకు వివరించారు. బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని సూచించారు. అలాగే 7వ నెల నుండి 2 సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి లక్ష్మి, అంగన్ వాడి కార్యకర్తలు, భాగ్యమ్మ, అనిత, కాంచన, సావిత్రి, వీఓ లీడర్ జయమ్మ ఆశా వర్కర్ తో పాటు తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## వైద్య ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం

బదిలీ ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తో పాటు ఉద్యోగ విరమణ సహజమని, విధుల్లో భాగంగా ప్రభుత్వ సేవలు అందించి, ప్రజలు, తోటి ఉద్యోగుల పట్ల వారు ఎలాంటి గుర్తింపు, గౌరవ ప్రతిష్టలు అందుకున్నారన్నదే ముఖ్యమైన అంశం అని వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి అన్నారు. మంగళవారం వజ్రకరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇక్కడి నుంచి బదిలీ అయిన ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ బదిలీ అయిన ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో ప్రజల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు గుర్తు చేశారు. బాలింతలు, చిన్నారులకు ఎలాంటి అనారోగ్య సమస్యలతో వచ్చినా అంకితభావంతో వైద్య సేవలు అందించి, బాధితుల ఆరోగ్య సంరక్షణకు కృషి చేశారని కొనియాడారు. తోటి ఉద్యోగులతో ఎలాంటి వివక్ష చూపకుండా సోదర భావంతో మెలిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. బదిలీపై వెళ్లిన సీనియర్ అసిస్టెంట్ మోక్ సూద్, సీనియర్ ఏఎన్ఎం తిరుమల దేవి, సచివాలయ ఏఎన్ఎంలు సుకన్య, భవ్య, ఉషా మౌనిక లను శాలువతో పూలమాలలు వేసి సత్కరించారు. వారి సేవలకు గుర్తుగా జ్ఞాపికలను అందించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు వాట్సప్ గవర్నెన్స్ తప్పక వినియోగించుకోవాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ను ప్రజలు తప్పక వినియోగించుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ అన్నారు. మంగళవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన వాట్సాప్ గవర్నెన్స్ సేవల పై గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణంలో ప్రజల చేతిలో ప్రభుత్వం (మనమిత్ర) సేవలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజల సౌకర్యార్థం వాట్సాప్ నెంబరు, క్యూఆర్ కోడ్ వంటి వాటితో యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. వాట్సాప్ ద్వారా 9552300009కు మెసేజ్ పంపితే ప్రభుత్వ రంగ సేవలకు సంబంధించి సుమారు 200 యాప్ లలో లావాదేవీలు, ఫిర్యాదులు, ఇతర అంశాల వంటి సేవలు పొందవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నేషనల్ స్కూల్‌లో చదివి ట్రిబుల్ ఐటీ కి ఎంపిక



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని నేషనల్ స్కూల్ శ్రీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి ముస్కాన్ ట్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యారు. మార్చి 2025లో జరిగిన టెన్త్ పరీక్షలు 589 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచి ఈ విషయం తెలిసిందే. ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల స్కూలు కరస్పాండెడ్ రవికుమార్ లక్ష్మి కౌశల్య ఉపాధ్యాయ సిబ్బంది ఆనందం వ్యక్తపరిచారు. నేషనల్ శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో చదివి ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల విద్యార్థిని తల్లిదండ్రులు మహమ్మద్ హుస్సేన్, షకీలా భాను ఆనందం వ్యక్తపరిచారు. ఆ స్కూల్ కరస్పాండెంట్ రవికుమార్, లక్ష్మీ కౌసల్య విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపించి విద్య బోధనలతో పాటు క్రమశిక్షణ కూడా నేర్పించడం వలనే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని కొనియాడారు.

## వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై సమావేశం




**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో వినాయక చవితి సందర్భంగా జరగనున్న వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. విగ్రహాల ఏర్పాటు, వాటి నిర్వహణ, ఉత్సవాల సమయంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు తదితర వాటి గురించి చర్చించారు. పెద్ద విగ్రహాలను ఒక ప్రదేశంలో, చిన్న విగ్రహాలు మరొక ప్రదేశంలో నిమజ్జనం చేసేలా చర్చించినారు. అందరీ సహకారం తో ఉత్సవాలను ప్రశాంతంగా, ఘనంగా జరుపుకుందామన్నారు. ఉత్సవాల నిర్వహణ, విగ్రహాలు ఏర్పాటు చేయదలచిన వారితో ఈనెల 8వ తేదీన సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తర్వాత కైలాస మోక్షాధామం (రుద్రాభూమి) అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ, కైలాస మోక్ష ధామం కమిటీ సభ్యులు కత్తి లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాధాకృష్ణ, గంగాధర్, రంగనాథ రెడ్డి, సురేంద్రనాథ్, సూర్యముని, రంగనాథ ప్రసాద్ బాబు, బాల సుబ్రమణ్యం, రాఘవ, లింగం కృష్ణయ్య, సుదర్శన శర్మ, కొట్టే విజయ్ కుమార్, మూతి రామకృష్ణ, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలోకి వందమంది వైసిపి కార్యకర్తలు చేరిక...

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సుపరిపాలనకు ఆకర్షితులై**

**పార్టీ తీర్థం పుచ్చుకున్న కదిరి నియోజకవర్గ వాసులు..**

**జనసేన కండువాలు కప్పి ఆహ్వానించిన అహుడా చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సుపరిపాలనకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నట్లు పలువురు నాయకులు తెలిపారు. మంగళవారం అనంతపురం సప్తగిరి సర్కిల్ పార్టీ కార్యాలయంలో కదిరి నియోజకవర్గ ఇన్చార్జి బైరవ ప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అనసూయ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అహుడ చైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ... పార్టీలో కష్టపడి పని చేసే వారికి ఎప్పటికీ సముచిత గుర్తింపు స్థానం ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు కిరణ్ కుమార్, అవుకు విజయకుమార్, మండల అధ్యక్షులు, నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జన్మదిన వేడుకలు

**మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో సంబరాలు**

**భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు...**
**జేజేల నినాదాలతో హోరెత్తిన టీ సర్కిల్**

**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. గురువారం కళ్యాణదుర్గం పట్టణంలోని టీ సర్కిల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ముందుగా ముస్లిం మైనార్టీలు భారీ ర్యాలీగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు స్వాగతం పలికారు. గజమాల వేసి సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఎమ్మెల్యే సురేంద్రబాబు కట్ చేసి పంచిపెట్టారు. మైనార్టీ సోదరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తనపై చూపుతున్న ప్రేమాభిమానానికి సురేంద్రబాబు ముగ్దులయ్యారు. మీ





అభిమానం వెలకట్టలేనిదని సురేంద్రబాబు వారిని అభినందించారు. ఈ సందర్భంగా జై తెలుగుదేశం పార్టీ.. అమిలినేని సురేంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి.. జై జై సురేంద్ర నినాదాలతో టీ సర్కిల్ మార్మోగింది. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, ఇటుకల రామాంజి, వార్డ్ అధ్యక్షుడు శేఖర్ స్టోర్ డీలర్లు జిలాన్ భాష, బోయ రాజశేఖర్, మాజీ వార్డ్ మెంబర్ రమేష్, భార్గవ్, కోఆప్షన్ సభ్యులు మునీర్, అన్వర్, రామకృష్ణ మాజీ ఎంపీటీసీ రాజేష్ భీమలింగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది లేనిచోటుకు బయో మైనింగ్ వ్యర్థాలను తరలించండి

**నగర మేయర్ మహమ్మద్ వసీం**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు ఇబ్బంది లేనిచోటుకు బయో మైనింగ్ వ్యర్థాలను తరలించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయోమైనింగ్ లో వెలువడుతున్న వ్యర్థాలను నగరంలోని ఎస్ఎస్ ట్యాంక్ లోకి తరలిస్తుండతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు.దీంతో మేయర్ మహమ్మద్ వసీం అధికారులు, సంభందిత కాంట్రాక్టర్, నాయకులు, స్థానికులతో కలసి ఎస్ఎస్ ట్యాంక్ ను మంగళవారం పరిశీలించగా అక్కడికి తరలిస్తున్న విషయం మాకు తెలియదని అధికారులు మేయర్ కు చెప్పడంతో ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగర ప్రజలకు ఇబ్బందిగా మారిన డంప్ యార్డ్ లో బయోమైనింగ్ చేపట్టడం స్వాగతిస్తామన్నారు.అయితే గతంలో నగరానికి మంచినీరు అందించిన ఎస్ఎస్ స్టోరేజ్ ట్యాంక్ లో బయోమైనింగ్ వ్యర్థాలను వేయడం వల్ల ఆ ప్రాంతం కలుషితమవడం,దుర్గంధం వ్యాపించి చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉంటుందన్నారు.అంతేకాకుండా ఎస్ఎస్ స్టోరేజ్ ట్యాంక్ ను వినియోగంలోకి తెచ్చి పాతురు ప్రాంతానికి మంచినీటి సరఫరా చేయాలని ఇప్పటికే నగరపాలక ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించడంతోపాటు ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. పీఏబీఆర్ నీటిని కెనాల్ ద్వారా ఎస్ ఎస్ ట్యాంకులో ఏర్పాటు చేయబోతున్న సంపు లోకి



విడుదల చేసిన అనంతరం నీటిని శుద్ధి చేసి నగరంలోని పలు ప్రాంతాలకు తాగునీరు అందించాలని నిర్ణయించారన్నారు. బయోమైనింగ్ వ్యర్థాల వల్ల భూగర్భజలాలు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున గతంలో ఏ విధంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా బయోమైనింగ్ వ్యర్థాలను తరలించారో అదే రీతిలో చేయాలని కాంట్రాక్టర్ కు సూచించామన్నారు.అయితే అధికారులు కూడా ఇక్కడికి బయోమైనింగ్ వ్యర్థాలనుతరలిస్తున్న విషయం మాకు తెలియదనడం ఆశ్చర్యంగా ఉందని,అధికారులు ఫీల్డ్ లో పర్యటిస్తే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావని సూచించారు.మేయర్ వెంట ఎస్ఈ రాజశేఖర్, డిఈ సత్య నారాయణ వైసీపీ నాయకులు గంగాధర్,లక్ష్మన్న,దాదా, ఖాలందర్,కాకర్ల శీనా,మషూద్ లతోపాటు స్థానికులు రఫీ,సిరాజుద్దీన్ ,రాజ శేఖర్ ప్రకాష్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఆనంద్, చందూ,బాషా మార్కెట్, బాలాచారి,ముత్యాలు రెడ్డి, మసూద్ తదితరులు పాల్గొన్నారు.



## బెలుగుప్పలో వాట్సప్ గవర్నర్స్ ర్యాలీ

**మన మిత్ర యాప్ ద్వారా 200 సేవలు**

**ప్రజలు వినియోగించుకోవాలి**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది మన మిత్ర యాప్ గురించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అలాగే యాప్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ఐటి మరియు ఆర్టీజిఎస్ మంత్రి లోకేష్ ఎంతో మంచి ఉద్దేశంతో వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర) యాప్ ను ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారని, గ్రామంలో యాప్ పై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, మనమిత్ర యాప్ ఒక వాట్సాప్ నంబర్ 9552300009 మెసేజ్ పంపడం ద్వారా ఇంటి దగ్గరికి సేవలు (క్యాస్ట్, ఇన్కమ్, బియ్యం కార్డు, హాల్ టికెట్, రిజల్ట్స్, పేమెంట్ స్టేటస్, మ్యారేజ్ సర్టిఫికెట్స్, కరెంట్ బిల్లులు) ఇలా అనేక సేవలు వినియోగించుకోవచ్చు అన్నారు. యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మిగిలిన వారికి వినియోగించుకొనేలా చూడాలని తెలిపారు. అలాగే మీ ఫోన్లో మనమిత్ర యాప్ నంబర్ ని సేవ్ చేసుకొని హాయ్ అన్న మెసేజ్ చేసి మీ సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగస్తులు, అనిల్ కుమార్, హనుమంత రెడ్డి, భైనే నారాయణస్వామి, స్వచ్ఛభారత్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## గుంతకల్లు నియోజకవర్గం నిరుద్యోగులకు అండగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఏపీ ఎస్ ఎస్ డి సి వారి సహకారంతో నిరుద్యోగ సమస్యని తీర్చడానికి జాబ్ మేళా ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గంలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత పాల్గొని తమ నైపుణ్యంతో ఉద్యోగం కోసం తమ ప్రయత్నాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని ఇక్కడికి 10కంపెనీల ప్రతినిధులు వచ్చారు. వారు కచ్చితంగా మా నియోజకవర్గం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. అదే విదంగా ఎస్కేపీ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ లక్ష్మయ్య మాట్లాడుతూ మా విద్యార్థుల కు ప్రతి రోజూ మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరగా స్పందించిన గుమ్మనూరు జయరాం కచ్చితంగా ప్రతి రోజూ కాలేజీ విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పిస్తానని మాట ఇచ్చారు. అదే విధంగా కాలేజ్ విద్యార్థులు రోజూ రావడానికి 3కిలోమీటర్లు నడవాల్సి వస్తుంది అని బస్సు కాలేజీ పరిసర ప్రాంతాల వద్దకు వచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ ప్రతాపరెడ్డి, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్. కృష్ణారెడ్డి, మార్కెడ్ డైరెక్టర్ కేసి హరి, పత్తి హిమబిందు, గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి..

### కలెక్టర్ కు పాత్రికేయుల వినతి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో పాత్రికేయులు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఏపీయూడబ్ల్యూజే పిలుపుమేరకు మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి తో పాటు కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలకు చెందిన పాత్రికేయులు వినతిపత్రం అందజేశారు. అక్రిడేషన్ కాల పరిమితి ముగిసి 8 నెలలు అవుతున్న ప్రభుత్వం నూతన అక్రిడేషన్లను మంజూరు చేయలేదని, జిల్లా కేంద్రంతో పాటు పలు ప్రాంతాలలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలాలు కేటాయించాలని కోరుతూ ప్రతిపత్రం అందజేశారు. పొడగింపు వల్ల చాలామంది పత్రికలు ఇబ్బందులు పడుతున్నారని, దశాబ్దాల పాటు పనిచేసిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాలను ఇక్కడ కూడా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణ, ఎలక్ట్రానిక్ జిల్లా అధ్యక్షులు లెక్కల హరి తోపాటు పలువురు పత్రికేయులు పాల్గొన్నారు.





## హంద్రీనీవా నుంచి మా గ్రామానికి నీరు ఇవ్వండి

- ఓబుళనాయనపల్లి గ్రామస్తుల విజ్ఞప్తి
- బత్తలపల్లి లో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం
- పాల్గొన్నపరిటాల శ్రీరామ్

**శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** మా గ్రామంలో మాకు, పంట పొలాలకు సాగు, తాగునీరు ఇచ్చి ఆదుకోవాలని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం మండలం ఓబుళనాయనపల్లి, బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి గ్రామంలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. శ్రీరామ్ స్వయంగా వారి సమస్యలు విని అర్జీలు స్వీకరించారు. ఓబుళనాయనిపల్లి గ్రామస్తులు ప్రత్యేకంగా శ్రీరామ్ ని కలిసి ఒక వినతి పత్రం అందజేశారు. మా గ్రామంలో చీనీ, దానిమ్మ, మామిడి, వేరుశనగ పంటలు ఎక్కువగా పండిస్తున్నారన్నారు. దాదాపు 450 బోరు బావులు ఉన్నాయని... అయితే చాలాసార్లు నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. అందుకే మా గ్రామానికి హంద్రీనీవా ద్వారా నీరు వచ్చే అవకాశం ఉందని.. ఆ సౌకర్యాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి తాగునీటి పథకం వాటర్ ప్లాంట్ 4కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉందని.. అక్కడి:నుంచి తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేస్తే గ్రామానికి నిరంతరాయంగా తాగునీటి సరఫరా ఉంటుందన్నారు. అలాగే మా గ్రామానికి ఇప్పటివరకు స్మశాన వాటిక లేదని.. దయచేసి మీరైనా ఆ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు శ్రీరామ్ కు వినతి పత్రం అందజేశారు. అలాగే ఓబుళనాయునిపల్లి గ్రామంతో పాటు ఎర్రాయపల్లిలో పలు సమస్యల పై అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులపై వేగంగా పరిష్కారం చూపించే ప్రయత్నం చేస్తామన్నారు. హంద్రీనీవా పథకం కి సంబంధించి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు తెలియజేస్తామని.. కచ్చితంగా గ్రామంలో పంటలు కాపాడే బాధ్యత తీసుకుంటామన్నారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున విజ్ఞప్తులు వస్తున్నాయని.. ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాల మీద... సంబంధిత మంత్రులు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రతి అర్జీకి స్థానిక నాయకులు బాధ్యత తీసుకునే విధంగా చూస్తామని శ్రీరామ్ తెలిపారు.

## క్యాబినెట్ లో జర్నలిస్టు సమస్యలను చర్చించి పరిష్కరించాలి.

### ఏపీయూడబ్ల్యూజే డిమాండ్



**హిందూపురం మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఏపీయూడబ్ల్యూజే అన్ని మండలాల తహసిల్దార్లకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాన్ని ఇవ్వాలని పిలుపునిచ్చింది. అందులో భాగంగానే హిందూపురం ఏపీ యూడబ్ల్యూజే కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హిందూపురం తహసిల్దార్ వెంకటేశ్వర్లు జర్నలిస్టుల సమస్యల పై వినతిపత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అక్రిడేషన్ కమిటీ ఏర్పాటు చేసి అడ్డగోలుగా నిబంధనలు తీసుకువచ్చి కేవలం కొంతమందికి మాత్రమే అక్రిడేషన్ మంజూరు చేసి ఆపై ఐదు సంవత్సరాల కాలం పాటు పొడగిస్తూ కాలం గడిపేశారని విమర్శించారు.కావున ప్రస్తుతం కుటుంబ ప్రభుత్వం జర్నలిస్టులకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం అండగా ఉండి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో సహా మంత్రులు మంత్రులు పలు సందర్భాల్లో తెలిపారు ఈ నేపథ్యంలోనే ఈ నెలలో జరగబోవు క్యాబినెట్ మీటింగ్ లో జర్నలిస్టుల ప్రధాన సమస్యలను చర్చించి జర్నలిస్టు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా క్యాబినెట్ నిర్ణయాన్ని తీసుకోవాలని జర్నలిస్టులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు వార్త స్టాప్ రిపోర్టర్ జే.ప్రకాష్ హిందూపూర్ నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు ఎన్.జి. నాగేంద్ర ,జిల్లా కమిటీ సభ్యులు (హిందూపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు) రామాంజనేయులు,టీవీ9 చంద్ర,టీవీ5 అంజనమూర్తి,సీనియర్ జర్నలిస్టు రాంప్రసాద్,కార్యదర్శి రాజగోపాల్, ప్రదీప్, చరణ్, రాజేష్, ఐ న్యూస్ గంగప్ప, దాసప్ప, నాగరాజు, గంగయ్య, రంగనాథ్ పాల్గొన్నారు.

## తల్లిపాలే చిన్నారులకు అసలైన పౌష్టికాహారం

### కదిరి సిడిపిఓ రాధిక



**కదిరి, మేజర్ న్యూస్ :** చిన్నారులకు తల్లిపాలకు మించిన పౌష్టికాహారం ఏదీ లేదని కదిరి సీడిపిఓ రాధిక పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం కదిరి అర్బన్ పరిధిలోని కుటాగుళ్ల 2 అంగ న్వాడి కేంద్రం నందు తల్లిపాల వరోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అంగన్వాడి పరిధిలోని పలువురు తల్లులు వారి పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడి పిఓ రాధిక మాట్లా డుతూ సాధారణంగా చంటి పిల్లలకు పాలు ఇవ్వడం కోసం నేటి తరం తల్లులు ఆసక్తి చూపకపోవడం జరుగుతోందన్నారు. అయితే ఇది ఏమాత్రం అటు తల్లికి ఇటు చంటి పిల్లలకు ఇరు వురికి కూడా నష్టదా యకమే అన్నారు. వాస్తవానికి మహిళలు ప్రసవం అనంతరం తమ ఆరోగ్యం, అదే విధంగా అందాన్ని దృష్టిలో పెట్టుకొని, తమ చంటి పిల్లలకు పోత పాలు పట్టడం జరుగుతోందని ఇది ఎంత మాత్రం ఆమో దయోగ్యంకాదన్నారు. చంటి పిల్లలకు తల్లి ముర్రుపాలు మొదు లుకొని, సుమారు ఏడాది పాటు తల్లి పాలు ఇవ్వడం వలన చంటి పిల్లల ఆరోగ్యం తో పాటు ఏమాత్రం డోకా లేకుండా ఉంటుం దన్నారు. పోత పాలు వలన చంటి పిల్లలు ఆరోగ్యం దెబ్బతిని, వారికి పాలు ఇవ్వనందుకు తల్లుల ఆరోగ్యం కూడా దెబ్బ తినే ప్రమాదం ఉందనే విష యాన్ని గుర్తుంచుకో వాలన్నారు. ఇలాంటి విషయాలను తెలియ జేయడం కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి, చంటి పిల్లలకు అదేవిధంగా తల్లులకు ఇంకా యువతులకు పౌష్టి కాహారం అందించడం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున ఈ విషయంలో అంగన్వాడీ కేంద్రం లోని కార్యకర్త, ఆయాల సేవలను వినియోగిం చుకుని ప్రతి తల్లి వారి పిల్లలను ఆరోగ్యం గానూ ఆనందక రంగాను ఉండేవిధంగా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉంద న్నారు. ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను సజీవనం చేసుకోవాలని సిడిపిఓ సూచించారు. కార్య క్రమంలో సూపర్వైజర్ లక్ష్మి, కార్యకర్తలు, పలువురు తల్లులు పాల్గొన్నారు.



## వాటర్ బాడీలపై ఆక్రమణలు గుర్తించి సమగ్ర నివేదికలు సమర్పించండి..

### జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాసాయి చెరువులు, ప్రాజెక్టులు, వాగులు, వంకలపై అనధికారంగా ఆక్రమించబడిన భూములను గుర్తించి, వాటికి సంబంధించిన ప్రణాళికలు, స్కెచ్‌లు, సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వాటర్ బాడీస్ వాచ్‌డాగ్ పై జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వాటర్‌బాడీలపై అక్రమంగా ఆక్రమించబడిన భూములను తక్షణమే గుర్తించి, వాటికి సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలను సిద్ధం చేసి సమర్పించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, పెనుకొండ, ధర్మవరం డివిజన్ల ఇరిగేషన్ కార్యనిర్వహణ ఇంజినీర్లు, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు, మునిసిపల్‌కమిషనర్లు, పాల్గొన్నారు.

## బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ ఇంచార్జ్ మక్బుల్ అహ్మద్



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని తూపల్లి, బొలిగుట్లపల్లి, మల్లమీదపల్లి గ్రామాలలో మంగళవారం కదిరి నియోజకవర్గ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వ యకర్త బి.ఎస్.మక్బుల్ అహ్మద్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలోనికి రావడానికి సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలను మభ్య పెట్టారని, చంద్రబాబు ఇచ్చినటువంటి మోసపూరిత హామీల వలన ఏ కుటుంబం ఎంత మేరకు నష్టపోయిందో ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేయడానికి చంద్రబాబు మోసా లను ఎండగట్టడానికి ఈ కార్యక్రమాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, వైస్ కన్వీనర్ శంకర్ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మి నరసింహ గౌడ్, మాజీ జెడ్పిటిసి భాస్కర్ రెడ్డి, హుస్సేన్ పీరా, ప్రభాకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగు చేసుకోవాలి

### -ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ సూచించారు. మంగళవారం అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు రైతు సేవ కేంద్రం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ మాట్లాడుతూ గత రాత్రి కురిసిన వర్షాలు వలన సాగు చేసిన పంటలు కంది, వేరుశనగ ,ఆముదం, మొక్కజొన్న పంటలు చేసుకోవాలని, ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి తెలిపారు. వర్షాధార పంటలలో ఎకరాకు ఒక బస్తా 20:20:0:13 కానీ 10:26:26 కానీ వేసుకోవాలని, పంటల భీమా ఖచ్చితంగా చేసుకోవాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలతో పాటు ఉధ్యాన పంటలను కూడా రైతు సేవ కేంద్ర సిబ్బంది ద్వారా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. డ్రోన్ వాడకం ద్వారా లాభాలను రైతులకు ఏడిఏ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకట్ కుమార్, ఏఈఓ భాగ్య ,ఆత్మ బిటీఎం అనురాధ ,సర్పంచు ఆలమూరు సూరి, రైతులు పాల్గొన్నారు.

# మలినము లేని పాలు.. తల్లిపాలు మధురం

**- సిడిపిఓ లక్ష్మి.**

**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్** పట్టణంలోని శివానగర్, రాజేంద్రనగర్, రావులచెరువు సెక్టార్లలో మంగళవారం అంగన్వాడి కేంద్రాల యందు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించాలని సిడిపిఓ లక్ష్మి తెలియజేశారు. వారోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడుతూతల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. ఎన్నో పోషకాలు ఉన్న ఈ పాలు పసిపిల్లల్ని చాలా ఆరోగ్య సమస్యల నుంచి రక్షించడంలో తోడ్పడతాయి. అయితే గత కొంత కాలంగా తల్లులు తమ పిల్లలకు పాలు ఇవ్వకపోవడం అనే ట్రెండ్ రోజురోజుకూ పెరుగుతోంది. అప్పుడే తల్లయిన వాళ్ళలో దాదాపు 30 శాతం మంది మహిళలు ఏదో ఒక కారణం వల్ల తల్లిపాలు ఇవ్వడం లేదు. తల్లిపాలు తాగి పెరిగిన పిల్లల మెదడు చురుగ్గా పని చేస్తుందని, అలాంటి వారు చదువులో బాగా రాణిస్తారని పలు పరిశోధనల్లో వెల్లడైంది. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత 4 నుంచి 5 రోజులపాటూ తల్లి వక్షోజాల్లో ఉత్పత్తయ్యే




పాలను 'ముర్రు పాలు' అంటారు. ఇవి పాపాయికి ఎలాంటి అలర్జీ, ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడతాయి. అలాగే ఈ పాలు బిడ్డ జీర్ణవ్యవస్థకు ఎలాంటి హాని కాలగనివ్వవు. రోగనిరోధక శక్తిని పెంచుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్లు గంగాభవాని, అరుణ, మణిమాల, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, గర్భవతులు, పిల్లల తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పంటలపై యాజమాన్య పద్ధతులు పాటించాలి

**- గోట్లూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం**
**- పాల్గొన్నమండల వ్యవసాయ అధికారి ముస్తఫా**

ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: ధర్మవరం మండలంలోని గొట్లూరు గ్రామం నందు సహాయ వ్యవసాయ సంచాలకుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సంచాలకులు ముస్తఫా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వేరుశనగ, కంది పంటలలో యాజమాన్య పద్ధతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, రైతు సహోదరలకు వివరించారు. అలాగే పంటను సాగు చేసిన రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. భూ యజమానులు, కౌలు దారులకు హక్కు పత్రాలు జారీ చేయడంలో సహకరించ వలసిందిగా కోరడమైనది. వేరుశనగ పూత దశలో ఎకరాకు 4 కిలోల జిప్సం వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. రైతులందరూ పొలం పిలుస్తోంది కార్యక్రమానికి



వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి అశ్వని, బీ టీ ఎం ప్రతిభ, ఆశాజ్యోతి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆజాద్ బాబు, రైతులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రైతులకు మరింత లాభదాయకం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏఐ) వినియోగంతో వ్యవసాయంలో రైతులకు మరింత లాభదాయకంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ శివ నారాయణ శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. మంగళవారం వ్యవసాయ అనుబంధ శాఖల జిల్లా డివిజను స్థాయి అధికారులతో అగ్రిస్టాక్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంశము పై జిల్లా స్థాయి శిక్షణా, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ మాట్లడుతూ వ్యవసాయ , రంగాలలో అగ్రిస్టాక్ ,ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగించి రైతులకు మరింత లాభదాయమయిన మెరుగు అయిన సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులను అమలు చేయుటలో ఏ విధంగా ఉపయోగపడుతోందో వివరించారు. అగ్రిస్టాక్ , ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి వ్యవసాయ , అనుబంధ శాఖల నుండి వివిధ రంగాలలో మెరుగైన ఫలితాలు కోసం సలహాలు, సూచనలు తెలిపారు.అగ్రిస్టాక్ యాప్ లో రిజిస్ట్రేషన్ అయిన ప్రతి రైతుకు 11 అంకెల కల యూనిక్ ఐడి నెంబర్ ను కేటాయించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు వ్యవసాయ, అనుబంధ శాఖలలో అమలు అవుతున్న వివిధ పథకాలను



అనుసంధానము చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొనే నేపథ్యంలో ప్రతి రైతుకి కూడా అగ్రిస్టాక్ యాప్ లో రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేయించుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో దాదాపు 2,80,000 రిజిస్ట్రేషన్ లు పూర్తి తెలిపారు. జిల్లా కలెక్టర్ శివ నారాయణ శర్మ వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో అగ్రిస్టాక్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) అనుబంధశాఖల నుండి అవుతున్న వివిధ పథకాల నుండి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## 76 బస్తాల పిడిఎస్ రైస్, రెండు వాహనాలు స్వాధీనం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** అనంతపురం టూ టౌన్ సిఐ శ్రీకాంత్.(వన్ టౌన్ ఇంచార్జ్)అనంతపురం జిల్లా నుంచి పావగడ కు తరలిస్తున్న 76 బస్తాల రేషన్ బియ్యం ను రెండు వాహనాలను అనంతపురం వన్ టౌన్ పోలీసులు సీజ్ చేశారు. సుబ్రమణ్యం, తరుణ్ తేజ్, ప్రకాష్ ,అనే ముగ్గురు రెండు వాహనాల లో, తరలిస్తుండగా ఎన్టీఆర్ మార్గ్ దగ్గర వన్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

## పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** మంగళవారం గుమ్మగట్ట పాత్రికేయులు రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ రజ వలి కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు తాసిల్దార్ కు సమస్యలు విన్నవిస్తూ సమాజానికి మూల స్తంభాలైన పాత్రికేయులు ప్రజా సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారధిగా నిలిచి పరిష్కరింప చేస్తున్న



పాత్రికేయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సంవత్సరాలుగా ఇంటి స్థలాల కోసం పోరాటం చేస్తున్న ప్రకటనలతోనే ప్రభుత్వం కాలం గడుపుతోందని ప్రతి పాత్రికేయునికి ఇంటి స్థలాలు గృహ నిర్మాణంతో పాటు నూతన అకటేషన్లు విలేకరులపై దాడులు జరగకుండా కమిటీలు తదితర డిమాండ్లను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘు, రామరాజు, ఓబులేష్ పెన్నయ్య, ఈరన్న,పాల్గొన్నారు

## చీర కొనివ్వలేదని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాలాజీ నగర్ కు చెందిన గట్టు భాగ్యమ్మ శ్రీరాములు కు సంతానమైన ఉషారాణి చీర కొనివ్వలేదని ఇంట్లోనే ఉరివేసుకొని మృతి చెందింది. ఈ సందర్భంగా పోలీసులు, తల్లిదండ్రులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గట్టు భాగ్యమ్మ భర్త శ్రీరాములు కూలి మగ్గము, టీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. మృతి చెందిన ఉషారాణి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బైపిసి రెండవ సంవత్సరం చదువుతోంది. నా భర్త మద్యంకు అలవాటు పడడంతో దాదాపు 5లక్షల వరకు బయట అప్పులు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 4వ తేదీ రాత్రి చిన్న కూతురు గట్టు ఉషారాణి తన కాలేజీలో ఫేర్వెల్ పార్టీ ఉందని కొత్త చీర కొనమని అడిగింది. కానీ పరిస్థితులు బాగా లేవని తల్లి చెప్పినా కూడా మొండిగా అన్నము తినక రాత్రి నిద్ర పోయిందని తెలిపారు. తదుపరి 5 తేదీ తెల్లవారుజామున నిద్రలేచి చూడగా ఇంట్లోనే ఉరి వేసుకుని చనిపోయిందని తెలిపారు. సమాచారాన్ని తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## ముర్రు పాలతోనే బిడ్డకు రోగనిరోధక శక్తి

**- ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తిపేంద్ర నాయక్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ముర్రుపాలు బిడ్డకు నిరోధక శక్తిని, శరీర ఎదుగుదలను ఇస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల ప్రాముఖ్యతను వారు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లిపాలును శిశువుకు ఇవ్వాలని తెలిపారు.



అంతేకాకుండా ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే బిడ్డకు ఇవ్వాలని తెలిపారు. కావున సంబంధిత అధికారులు తల్లిపాలు అవగాహన తప్పక కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యాధికారి డాక్టర్ నజీర్ తోపాటు డాక్టర్ మాధవి, డాక్టర్ శైలజ, పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్ సురేష్ నాయక్, డాక్టర్ శ్రావణి, డాక్టర్ శ్వేత, డాక్టర్ ప్రియ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి, ఎండి అసిస్టెంట్ లక్ష్మి నారాయణ, ఎన్ఎంఎస్, ఆశా వర్కర్లు, బాలింతలు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని బైపాస్ రోడ్డు, రైల్వే బ్రిడ్జ్ సమీపంలో చింతచెట్టు కింద మండలంలోని పల్లేపల్లి గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న హరిజన మల్లికార్జున మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు మండలంలోని మలకాపురం గ్రామానికి చెందిన హరిజన తిప్పన్న కుమారుడు హెచ్. మల్లికార్జున సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల క్రితం కర్నాటక లోని మరవ గ్రామానికి చెందిన మంజుళ అనే అమ్మాయితో వివాహం జరిగింది. ఈమె 5 నెలల క్రితం డెలివరీ అయింది. అయితే భార్య భర్తలిద్దరికీ తరచూ గొడవలు జరిగేవి. ఆ కుటుంబకలహాలతో విసుగుచెందిన మల్లికార్జున మంగళవారం మధ్యాహ్నం టమోటా పంటకు పిచికారి చేసే పురుగులమందును సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తాను పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు కుటుంబసభ్యులకు మెసేజ్ చేశాడు. వారు వెంటనే అర్బన్ సీఐ జయానాయక్ ను ఆశ్రయించారు. జిల్లా ఎస్పీ జగదీష్ సహకారంతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి లొకేషన్ ను ట్రేస్ చేశారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని అపస్మారక స్థితిలో పడిఉన్న ఆ యువకుడిని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స చేసిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం బళ్లారి విమ్స్ కు రెఫర్ చేశారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. కాగా కుటుంబకలహాలే కారణమని మల్లికార్జున తరపు బంధువులు ఆరోపిస్తున్నారు.

## మొక్కలు నాటిన శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థులు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు స్వచ్ఛతా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా మంగళవారం కళాశాల నందు విద్యార్థిని విద్యార్థులు మొక్కలను నాటడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేవగన్నేరు, శంఖు, మామిడి, ఉసిరి, నిమ్మ, వేప, రావి తదితర రకాల మొక్కలను కళాశాల ఆవరణ నందు నాటి వాటిని విద్యార్థులు దత్తత తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, అధ్యాపకులు శిరీష, హరీష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణాపురంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

బుక్కపట్నం మేజర్ న్యూస్: బుక్కపట్నం మండలం పరిధిలోని కృష్ణాపురం గ్రామపంచాయతీలో మంగళవారం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని వైయస్సార్సీపి మండల నాయకులు మండల కన్వీనర్ కొత్తకోట కేశవ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు ఇంటింటికి తిరిగి బాబు చేస్తున్న మోసాన్ని వివరిస్తూ ప్రజలు మేల్కొని వైఎస్సార్సీపీ పార్టీకి జగన్మోహన్ రెడ్డికి మద్దతు పలకాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీధర్ రెడ్డి జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి స్టేట్ వైఎస్ఆర్సిపి జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి కృష్ణాపురం సర్పంచ్ హుస్సేన్ బాషా సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి మండల కార్యదర్శి కిష్టప్ప సీనియర్ నాయకులు ఉపేంద్ర ఎంపీటీసీ కేశవ నాయుడు సీనియర్ నాయకులు రమణ ఆర్యవైశ్య అధ్యక్షులు గుప్తా గారు గోపాలపురం శంకర్ వాణిజ్య విభాగం అధ్యక్షులు మంగ్లీ కేశవ వైయస్సార్సీపి యూత్ మండల అధ్యక్షులు ధర్మతేజ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్ బీసీ సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ ఎల్ఐసి బుచ్చయ్య గారి పల్లి వైస్ సర్పంచ్ కృష్ణారెడ్డి గారు మండల కార్యదర్శి సూర్యనారాయణ మండల సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు విజయ రెడ్డి మండల వైస్ ఎంపీపీ ఆదినారాయణ బుక్కపట్నం మండల వైఎస్ఆర్సిపి నాయకులు నారాయణస్వామి డిస్కవర్ పల్లి సర్పంచ్ గోవిందు రెడ్డి అన్న గారు నియోజకవర్గ సీనియర్ నాయకులు రంగారెడ్డి అగ్రహారం మల్లేశు కొత్తకోట రఘు శివయ్య మారాల జగన్మోహన్ రెడ్డి ఎల్ఐసి చంద్ర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల సమస్యలను
# వెంటనే పరిష్కరించాలి

**- ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన ఏపీయూడబ్ల్యూజే**

శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే కమిటీ డిమాండ్ చేసింది. జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఏపీడబ్ల్యూజే పిలుపు మేరకు మంగళవారం "జర్నలిస్టుల డిమాండ్స్ డే" నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం ఆర్డీవో ఆర్డీవో సూపరింటెండెంట్ కు వినతిపదన సమర్పించిన ఏపీడబ్ ఏపీయూడబ్ల్యూజే నాయకులు, పాత్రికేయులు పలు ఈ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అధికారులకు అందజేశారు. ప్రధానంగా ధర్మవరం పట్టణంలో ఏపీయూడబ్ల్యూజే తరఫున ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని, అర్హులైన ప్రతి విలేఖరికి వెంటనే అక్రిడేషన్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ గా పనిచేసి రిటైర్డ్ అవుతున్న విలేకరులకు పింఛన్ సదుపాయాన్ని ఇతర రాష్ట్రాల మాదిరీ కొనసాగించాలని వారు పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూజే రెవెన్యూ డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్, జాంపుల అజయ్ నాయుడు మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉంటూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా పని చేస్తున్న పాత్రికేయులు ఈ సమాజంలో తీవ్ర అన్యాయానికి గురువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ల తేదీ పొడిగింపు వల్ల చాలామందికి అన్యాయం జరిగిందని,నిబంధనలు సడలింపు లేక ఎంతోమంది ఆరోగ్యశ్రీ పథకానికి నోచుకోలేదన్నారు. అధికారానికి రాక ముందు ప్రమాద భీమా, ఇళ్ల స్థలాలు మంజూరు వంటి సదుపాయాలు కల్పిస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయని, వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లు సమాజానికి సేవలందించిన జర్నలిస్టులు శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపడానికి అనుభవం, వయసు ప్రాతిపదికన పింఛన్లు మంజూరు చేయాలని, ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఇస్తున్నారని తెలిపారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే సీనియర్ నాయకులు బావిశెట్టి, జిల్లా నాయకులు రాంప్రసాద్, రమేష్ నాయుడు, మదనాపు రామాంజనేయులు బిల్లే జయశంకర్, పామాల నాగేంద్ర, డివిజన్ గౌరవ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి నాయకులు గురు ప్రసాద్ (గోల్డ్), సాకే ఆదినారాయణ, బత్తలపల్లి శ్రీనివాసులు, తాడిమర్రి ఆదినారాయణ, సాకే శ్రీనివాసులు, హెచ్ఎంఆర్ రమణ, ఇలియాజ్ , బత్తలపల్లి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## వాట్సాప్ గవర్నన్స్
## మనమిత్రా పై అవగాహన ర్యాలీ,

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో విద్యార్థులచే వాట్సాప్ గవర్న నెన్స్ మన మిత్రపై అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులచే గ్రామంలో ర్యాలీని నిర్వహించి బస్టాండ్ ఆవరణంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మనమిత్ర వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రభుత్వం మన చేతుల్లో ఉంటుందని, మీ వివరాలను టెస్ట్ రూపంలో గానీ వాయిస్ రూపంలో గానీ పంపవచ్చునని ప్రభుత్వ వాట్సప్ నెంబర్ 9552300009 ఈ నెంబర్కు హాయ్ అని సందేశం పంపితే, మీకు కావలసిన సేవలను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఎలక్ట్రిసిటీ బిల్లు, దానికి అనుసంధా నమైన ఫోన్ నెంబరు, తదితర వివరాలతో పాటు అన్ని తెలుసుకుని , మీరు లబ్ది కోరే ప్రభుత్వ పథకాలు ఫలితం తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, సెక్రెటరీ సురేష్, డిజిటల్ అసిస్టెంట్, సిబ్బంది. పెడపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## పీ4 పథకం..
## పేదల జీవితాల్లో కొత్త వెలుగులు

**టీడీపీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్**



కదిరి మేజర్ న్యూస్: పేదల జీవితాలను మెరుగుపరిచి వారి బంగారు భవిష్యత్తు కోస్ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు పి-4 ను కార్యక్రమా నికి ప్రారంభించినట్లు కదిరి పట్టణాధ్యక్షుడు తెలిపారు. ఇందులో భాగంగా మంగళ వారం మున్సిపల్ పరిధిలోని 36 వార్డు (కుటాగుల్ల)లో హరి అధ్వర్యంలో పి-4 కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం సీఎం చంద్రబాబు ప్రారంభించారని, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు లబ్దిదారుల తో సమీక్షా సమావేశం జరిగింది. పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ పీ4 పథకం పేదల జీవన శైలిని మార్చే మార్గదర్శి అని అన్నారు. లబ్ధిదారులను అభినందించారు. అభివృద్ధి కోసం టీడీపీ తీసుకుంటున్న ప్రతి అడుగు ప్రజల భవితకే బలమైన మద్దతు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష హోదా లేని వారు ప్రజల కోసం ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటే ఎందుకు వైఎస్ఆర్సిపి పార్టీలో ఎందుకు ఉన్నామా అని వారం తాకు వారే విమర్శం చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ ఆశాలత, టీడీపీ నాయకులు ఆజాం, బాషా, శ్రీరాములు బాబాసాబ్, ప్రకాష్, గంగన్న, జయరాం శ్రీనివాసులు, సచివాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల సమస్యలు పరిష్కరించాలి
## చలో విజయవాడ



నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా నెల కొన్ని సర్పంచుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చలో విజయవాడలో పంచాయతీ రాజ్ కమిషనర్ ముట్టడి కార్యక్రమానికి నల్లమాడ సర్పంచులు తరలి వెళ్లి ఈ ధర్నా కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని నల్లమాడ మండలం లోనే పంచాయతీ సర్పంచులు తెలి పారు. గ్రామ పంచా యతీలకు నిధులను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని డిమా డ్ చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీల ఖాతాల్లోకి విడుదల చేసి అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిం చాలని కోరారు. అనం తరం వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీ రాజ్ కమిషనర్ కు అందించినట్టు తెలిపారు. తరలి వెళ్లిన వారిలో నల్ల మాడ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు రజనీ కాంత్ రెడ్డి, పులగంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి , నాయకులు నాగరాజు నాయుడు, నరసింహ మూర్తి, వేళ్ళమద్ది సర్పంచ్ బొజ్జ నాయక్, కురుమాల సర్పంచ్ లింగమూర్తి, రెడ్డిపల్లి సర్పంచ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## విశ్రాంత సిహెచ్ఓ మృతి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని చౌటుకుంటపల్లి గ్రామా నికి చెందిన రత్నమ్మ ( 65)విశ్రాంతి ఉద్యోగి సిహెచ్ఓ గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన రత్న మ్మ వివిధ ప్రాంతాల లో వైద్య శాఖలో విధులు నిర్వహించి గోరంట్ల మండలంలోని విధులు నిర్వహిస్తూ రిటైర్డ్ కావడం జరిగింది. అప్పటి నుంచి భర్త చందన బాబు స్వగ్రామం చౌటుకుంటపల్లిలోనే ఉంటున్నారు. భర్త చందన బాబు సుదీర్ఘకాలంగా వివిధ దిన పత్రికలలో సీనియర్ పాత్రికే యుడు పనిచేయడం జరిగింది. రత్నమ్మ మృతి చెందిన విషయం తెలుసు కున్న అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు నాయకులు పార్టీలకతీతంగా తరలివెళ్లి భౌతిక కాయని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## జిల్లా సమాఖ్య సమావేశం...
## ముఖ్యఅతిథిగా హాజరైన విజయనగరం పీడీ శ్రీనివాస్ ఫణి



లేపాక్షి, మేజర్ న్యూస్: మండలం నందీశ్వర మండల సమైక్య నందు జరుగుతున్న జిల్లా సమైక్య సమావేశానికి విజయనగరం పిడి శ్రీనివాస ఫణి జిల్లా మీటింగ్ ను సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా ఇక్కడ జరుగుతున్న జీవనో పాదుల గురించి చర్చించడం, జిల్లా సమాఖ్య లోని అజెండా ప్రకారం చర్చిం చారు. ఇక్కడ ఈ లేపాక్షి మండలంలో ఉన్న సంఘాల యెక్క పనితీరును తెలుసు కొని పిడి బాగా జరుపుకుంటున్నారని హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని 32 మండలాలకు సంబంధించిన మండల సమాఖ్య అధ్యక్షులు, డిపిఎం ఫైనాన్స్ రామిరెడ్డి, డిపిఎం ఎంకే సత్యనారాయణ, డిపిఎం లైవ్లీహుడ్ రామ్మోహన్, డిపిఎం సి బి ఓ ఫైనాన్స్ అరుణ, ఏపీఎంలు రామేశ్వర్ రెడ్డి, ఎస్‌విపి ఏపిఎం ఓబులేసు, ఉన్నతి ఏపిఎం లలిత తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం సిడిపిఓ గాయత్రి దేవి



నల్లమాడ, మేజర్ న్యూస్ : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఓబులదేవరచెరువు క్లస్టర్ సిడిపిఓ గాయత్రి దేవి తెలిపారు. మండలం లోని రెడ్డిపల్లి సెక్టర్ నందు అన్ని గ్రామాలలో మంగళవారం అంగ న్వాడీ కార్యకర్తలు, ఆయాలు వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొని ర్యాలీ నిర్వహించి, తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగానే గాయత్రి దేవి మాట్లా డుతూ గ్రామాలలో పుట్టిన బిడ్డకు తల్లులు ముర్రుపాలు తాపడం వలన అనేక ప్రయోజనాలు ఉంటా యని వివరించారు. అంగన్వాడి సెంటర్లను గర్భిణీలు బాలిం తలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకోవాలని సిబ్బం ది ఇచ్చే సలహాలు సూచనలు తప్ప కుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్యవతి, హెల్త్ సూపర్వైజర్ రామాంజనేయులు, హెల్త్ ఎడ్యుకేటర్ రామచంద్ర, అంగ న్వాడి కార్యకర్తలు రంగమ్మ, మేరీ, సుజాత, నాగ రత్నమ్మ, లీలావతి, అన్ని సెంటర్ల కార్యకర్తలు, ఆయాలు సిబ్బంది పాల్గొన్నారు.

## పట్నం పిహెచ్సిని తనిఖీ చేసిన
## జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి



కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ లోని పట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవారం డిస్ట్రిక్ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగేంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిర్దేశించిన టార్గెట్స్ ను వంద శాతం అధిగమించాన్నారు. ఆశా కార్యకర్తలు ప్రతి ఒక్కరూ మీకు కేటా యించిన గర్భవతులు నమోదుల సంఖ్యను కచ్చితంగా నమోదు చేయించాలని తెలియజేశారు ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, ఆశా కార్య కర్తలు సమన్వయంతో సరైన సమయంలో గర్భవతులను గుర్తించి నమోదు చేసి వారికి వైద్య సేవలను అందించాలని, గర్భ వతులు నవజాత శిశువుల యొక్క ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సత్వ రముగా వైద్య సేవలు అందేటట్లు చూసు కోవాలని తెలియ జేశారు. సిబ్బంది, రికార్డులను తనిఖీ చేసి వారికి తగిన సూచనలను సలహా లన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ వినోద్ కుమార్, సిహెచ్ఓ లక్ష్మీదేవమ్మ, సూప ర్వైజర్లు పద్మజ, విజయశేఖర్, వైద్య సిబ్బంది సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్యాంకు అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం.

**బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రతా సైబర్ నేరాలు పట్ల కస్టమర్లను అప్రమత్తం చేయడంలో బ్యాంకర్ల పాత్రపై సమావేశం**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. జిల్లాలోని బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలు... ప్రజలు సైబర్ మోసగాళ్ల బారినపడకుండా ఉండటంలో బ్యాంకర్లు ఎలాంటి ముందస్తు అవగాహన చేపట్టాలి %ఆ% చర్యలు తీసుకోవాలి, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ సమీక్షలో బ్యాంకు అధికారులకు జిల్లా ఎస్పీ గారు పలు సూచనలు చేశారు.

ఆర్.బి.ఐ గైడ్లైన్స్ ప్రకారం ప్రతి బ్యాంక్ మరియు ఏటీఎంల వద్ద నిర్దేశిత భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలన్నారు. ప్రతి బ్యాంకు అదికారులు మీ బ్యాంకు ప్రవేశ/ నిష్క్రమణ మార్గాలు, చుట్టుపక్కల పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సీసీటీవీ కెమెరాలు అమర్చుకోవాలి. ఏటీఎం ల వద్ద 24%శ%7 పనిచేసే డే అండ్ నైట్ రికార్డు అయ్యి దృశ్యం క్లారిటీగా కనపడేలా అత్యాధునిక హెచ్డి కెమెరాలను అమర్చడమే కాకుండా వాటి డేటా క్లౌడ్ స్టోరేజ్ లో నిక్షిప్తం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఫిజికల్ సెక్యూరిటీ పరంగా బ్యాంకులు మరియు ఏటీఎంల వద్ద గల కిటికీలు మరియు గ్రిల్ గేట్లు స్ట్రాంగ్ గా ఉండే విధంగా చూసుకోవాలి మరియు షట్టర్లకు నాణ్యత కలిగిన తాళాలు ఉపయోగించాలన్నారు..బ్యాంకు విధుల్లో నియమించుకునే తాత్కాలిక సిబ్బంది మరియు అవుట్సోర్సింగ్ భద్రతా సిబ్బందికి ముందుగా పోలీసు వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించాలి.ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు నియమించబడిన బ్యాంకు అధికారులకు, సంబందిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసే సౌకర్యంతో కూడిన భద్రతా అలారం వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సెక్యూరిటీ మరియు ఫైర్ సెక్యూరిటీ పరికరాల పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో బ్యాంకు ప్రాంతంలో లైటింగ్ బాగా ఉండే విధంగా చూడాలన్నారు.

డిజిటల్ అరెస్ట్,లోన్ యాప్స్ , ఫిషింగ్ ఈమెయిల్స్, ఓటిపి ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్స్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ గురించి ఖాతాదారులకు బ్యాంకులలో అప్రమత్తం చేస్తూ సైబర్ మోసాల గురించి అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలి. కస్టమర్లకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

మీ బ్యాంక్ నందు అత్యవసర ఫోన్ కాల్ నెంబర్లు మరియు సైబర్ క్రైమ్ కు సంబందించిన హెల్ప్ లైన్ నెంబర్లను స్పష్టంగా బ్యాంకులో ప్రదర్శించాలన్నారు. కొందరి ఖాతాదారుల ఖాతాలలో అతి పెద్ద మొత్తాలలో లావాదేవీలు జరిగినప్పుడు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్ల గురించి ఖాతాదారులను అప్రమత్తం చేయాలి. అధిక మొత్తం కల్గిన లావాదేవీలు జరుగుతున్న వారి ఖాతాలను వెరిఫై చేయాలి. క్షేత్ర స్థాయి పరిస్థితులపై పరిశీలించాలి. అనుమానం వచ్చిన ఎడల వారి వివరములు వెంటనే పోలీసు వారికి తెలియపరచవలెను.ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి బ్యాంకు అధికారులను సంప్రదించి నప్పుడు తక్షణ సహాయం కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం తెలియజేయాలన్నారు. 1930/ఎన్సీఆర్పీ పోర్టల్ నందు కంప్లైంట్ చేయించిన తరువాత మాత్రమే పోలీసువారిని సంప్రదించమని చెప్పాలి.సైబర్ నేరం జరిగిన తక్షణమే సదరు టోల్ ఫ్రీ నంబర్ కు గోల్డెన్ హవర్ లో కంప్లైంట్ చేయిస్తే తగు న్యాయం జరుగుతుందన్నారు.అనంతరం... ప్రజలు సైబర్ నేరాలలో ఇరుక్కోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా పోలీసుశాఖ తయారు చేసిన పోస్టర్లను బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులతో కలసి ఆవిష్కరించారు.

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం.

- వెయ్యి ట్రాక్టర్లతో రైతుల భారీ ర్యాలీ.
- హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



**మడకశిర మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ఏడాదికి 20వేల రూపాయలను అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి నియోజకవర్గ రైతులు ధన్యవాదాలు తెలుపుతూ చంద్రన్న సుఖీభవ అంటూ రైతులు స్థానిక పట్టణంలోని శ్రీ మెట్టు బండ ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి శివాలయం వరకు రైతులు 1000 ట్రాక్టర్లతో భారీ ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల లో భాగంగా రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మొదట విడతగా 7000 రూపాయలు రైతుల ఖాతాలోకి జమ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గ రైతులను మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా ద్వారా రైతులకు ఏడాదికి 15 వేల రూపాయలు ఇస్తానని చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ వాటా తో కలిపి 15000 రూపాయలను అరకొరగా రైతుల ఖాతాలో వేయడం రైతులను నమ్మించి మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు., కూటమి ప్రభుత్వం అధికారంలో వస్తే రైతుల ఖాతాలో కేంద్ర ప్రభుత్వం వాటా కలిపి 20,000 సంవత్సరానికి జమ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గంలో ఉన్న రైతుల ఖాతాలోకి దాదాపు 30 కోట్లు వేయడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమం అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు గ్రామాల్లోకి వెళ్లి సూపర్ సిక్స్ హామీ చేయలేదని ప్రజల దగ్గరకు పోతే ప్రజలే వారిని చీకోడుతున్నారని గతంలో జగన్మోహన్ రెడ్డి చెప్పిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా నెరవేర్చలేదని ప్రజలే వాపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం దిశగా అడుగులు వేస్తూ, పరిశ్రమల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పన, ఉచిత గ్యాస్ సిలిండర్ , ఎన్టీఆర్ భరోసా పెన్షన్, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, చదువుకునే విద్యార్థులందరికీ తల్లికి వందనం, అదేవిధంగా ,ఆటో డ్రైవర్లకు శుభవార్త, వంటి అనేక పథకాలను ఇప్పటికే నెరవేర్చడం జరిగిందన్నారు. గత వైసిపి పాలనలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి స్కాములు చేయడం ద్వారా వైసిపి పార్టీలో ఉన్న నాయకులు ఒక్కొక్కరు జైలు పాలు అవుతున్నారని ఆ విషయాన్ని ప్రజల్లో డైవర్ట్ చేయడం కోసం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల్లో స్పందన కరువైందని వారు తెలిపారు. మంత్రి నారా లోకేష్ విద్యారంగంలోనూ, ఐటీ రంగంలోనూ అనేక మార్పులు తెచ్చి ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ బడులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. గతంలో రాష్ట్రం నుంచి జగన్ అక్రమాలకు భయపడి తరలి వెళ్లిన పరిశ్రమలన్నీ ఇప్పుడు మళ్లీ ఏపీలో పునః ప్రారంభిస్తున్నారని వారు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలలో పర్యటిస్తూ అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను బాగు చేయడం కోసం యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామపంచాయతీలో 20 లక్షల నుంచి 30 లక్షల వరకు సిసి రోడ్లను మంజూరు వేయించడం జరిగిందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్, జడ్పిటిసి సభ్యులు, మున్సిపల్ చైర్మన్ మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు, ప్రధాన కార్యదర్శులు, మాజీ ఎంపీపీలు , కౌన్సిలర్లు,సర్పంచులు మాజీ సర్పంచులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కూటమి నాయకులు, పెద్ద ఎత్తున అన్నదాతలు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, ఓ.డి.చెరువు

## జిల్లాకు చేరుకున్న వివిధ కంపెనీల ఎరువులు

- పరిశీలించిన ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఈ ఏడాది ఖరీఫ్ లో రైతులు సాగుచేసిన పంటలకు అవసరమైన వివిధ కంపెనీల ఎరువులు జిల్లా కేంద్రానికి సమీపంలో చేరుకున్న చేరుకున్నట్లు ఏడిఏ అల్తాఫ్ ఆలీ ఖాన్ తెలిపారు. మంగళవారం ఆయన స్టేషన్లకు వెళ్లి ఎరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీల్ కంపెనీ కి చెందిన ప్రైవేటు డీలర్లకు 20:20:0:13 ఎరువు 650 మెట్రిక్ టన్నులు, 28:28:0 ఎరువు 355 మెట్రిక్ టన్నులు, మార్క్ ఫెడ్ కు 20:20:0:13 మాత్రమే 60 మెట్రిక్ టన్నులు, గ్రోమోర్ సెంటర్ ల కు 20:20:0:13 ఎరువు 86 మెట్రిక్ టన్నులు 28:28:0 ఎరువు 47 మెట్రిక్ టన్నులు వచ్చాయని తెలిపారు. పిపిఎల్ కంపెనీకి చెందిన ఎ ఎరువులు ప్రైవేటు డీలర్లకు 20:20:0:13 ఎరువు 297 మెట్రిక్ టన్నులు , డిఎపి ఎరువు ప్రైవేటు డీలర్లకు 295 మెట్రిక్ టన్నులు, మార్క్ ఫెడ్ కు డి ఎపి 160 మెట్రిక్ టన్నులు, కంపెనీ గోదాం కు 20:20:0:13 ఎరువు 320 మెట్రిక్ టన్నులు వచ్చాయని తెలిపారు.మహాధన్ కంపెనీ కి చెందిన 10:26:26 ఎరువు ప్రైవేటు డీలర్లకు మాత్రమే 587 మెట్రిక్ టన్నులు వచ్చినవని ఏడీఏ తెలిపారు. వచ్చిన ఎరువులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశం ప్రకారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. యూరియా వేగిన్లు జిల్లాకు చేరుకున్నాయని తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

**మండల అధ్యక్షుడు నరేష్, సుబ్బరాయుడు తహసీల్దార్ కు వినతి పత్రం..**



**రామగిరి మేజర్ న్యూస్:** జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలనిఏపి డబ్ల్యూజే మండల అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం జర్నలిస్టుల సమస్యలపైరాష్ట్ర వ్యాప్తంగా ఏపీడబ్ల్యూజే పిలుపు మేరకు మంగళవారం "జర్నలిస్టుల డిమాండ్స్ డే" నిర్వహించారు. ఈ సందర్భంగా రామగిరి మండలం తహసిల్దార్ రవికుమార్ కు ఏపీయూడబ్ల్యూజే నాయకులు మరియు పాత్రికేయులు పలు ఈ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అధికారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి విలేఖరికి వెంటనే అక్రిడేషన్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ గా పనిచేసి రిటైర్డ్ అవుతున్న విలేకరులకు పింఛన్ సదుపాయాన్ని ఇతర రాష్ట్రాల మాదిరీ కొనసాగించాలని వారు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసందానంగా ఉంటూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా పని చేస్తున్న పాత్రికేయులు ఈ సమాజంలో తీవ్ర అన్యాయానికి గురువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ల తేదీ పొడిగింపు వల్ల చాలామందికి అన్యాయం జరిగిందని,నిబంధనలు సడలింపు లేక ఎంతోమంది ఆరోగ్యశ్రీ పథకానికి నోచుకోలేదన్నారు. అధికారానికి రాక ముందు ప్రమాద భీమా, ఇళ్ల స్థలాలు మంజూరు వంటి సదుపాయాలు కల్పిస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయని, వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నో ఏళ్లు సమాజానికి సేవలందించిన జర్నలిస్టులు శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపడానికి అనుభవం, వయసు ప్రాతిపదికన పింఛన్లు మంజూరు చేయాలని, ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఇస్తున్నారని తెలిపారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు ప్రసాద్, మధుసూదన్ పాల్గొన్నారు.

# చంద్రబాబు ఎన్నికల హామీలు మరిచిపోయారా ?

**స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి..**

**-వామపక్ష పార్టీల సంయుక్త నిరసన ధర్నా**




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: వామపక్ష రాజకీయ పార్టీలైన సిపిఐ, సిపిఐఎం, సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ), సిపిఐ ఎంఎల్, ఎస్‌యూసీఐ (సి) సంయుక్తంగా, నిరసిస్తూ మంగళవారం అనంతపురం పాతూరు నందు పవర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు సిపిఎం నగర కార్యదర్శి రామి రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నాగరాజు నాయక్, ఎస్ సి ఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర ,సిపిఐ ఎంఎల్ నాయకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ చార్జీల భారం వివాదాస్పద స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలన్నారు.

ఎన్డీఏ కూటమిలో భాగమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలానికే విద్యుత్ చార్జీలను పెంచడం ప్రజావ్యతిరేక చర్యగా ఖండిస్తున్నామన్నారు. ప్రజల గోప్యత, ఆర్థిక భద్రతను హరించేలా ప్రజలపై బలవంతంగా రుద్దుతున్న స్మార్ట్ మీటర్లు మామూలు వినియోగదారులపై మరింత భారంగా మారుతోందన్నారు. కేంద్రం కార్పొరేట్ లాభాల కోసం రాష్ట్రాలపై స్మార్ట్ మీటర్లను బలవంతంగా రుద్దుతోందని అని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు , నారా లోకేష్ ప్రజలకు ఇచ్చిన హామీలను వామపక్షాలు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

"స్మార్ట్ మీటర్లు, విద్యుత్ చార్జీలు, నిత్యావసర ధరలు తగ్గిస్తాం" అని చెప్పిన వాళ్లే, ఇప్పుడు అధికారంలోకి వచ్చి ప్రజలపై స్మార్ట్ మీటర్లను రుద్దడం ఘోరమైన మోసమని పేర్కొన్నారు."ఎవరైనా స్మార్ట్ మీటర్లు బిగిస్తే మీటర్లాని పగలగొట్టాలి" అని గతంలో నారా లోకేష్ బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలు ప్రజలకు గుర్తే ఉన్నాయని, ఇప్పుడు అదే వారు అధికారంలోకి వచ్చి అదే చర్యలకు మార్గం వేసే విధంగా వ్యవహరించడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . విద్యుత్ చార్జీలను తగ్గించాలని,స్మార్ట్ మీటర్ల అమలును పూర్తిగా రద్దు చేయాలన్నారు. ,విద్యుత్ రంగాన్ని ప్రజా ప్రయోజనాల కోసమే నడపాలి కానీకార్పొరేట్ లాభాల కోసమే కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు జాన్సన్ బాబు సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డి, కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య,రమణ,పద్మావతి,సంతోష్ కుమార్,రాజేష్. నగర సహాయ కార్యదర్శి వీ. కృష్ణుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగేంద్ర, సీఐటీయూ జిల్లానాయకులు, గోపాల్ మంత్రి వరలక్ష్మి, రాజు, ఏ ఐ వై ఎఫ్, డి వై ఎఫ్ ఐ,ఏ ఐ డి ఎస్ ఒ,ఏఐటీయూసీ, మహిళా సమాఖ్య నాయకులు వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.

## పంటలు ఎండుతున్నాయి..

## విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

**-మీ సమస్య -మా బాధ్యతలో గ్రామస్తులు వినతి**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గాండ్లపర్తి గ్రామంలో విద్యుత్ కోతలతో గత కొన్ని రోజులుగా పంటలు ఎండుతున్నాయని రైతులు మీ సమస్య – మా బాధ్యత కార్యక్రమంలో మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు ప్రభాకర్ మాట్లాడుతూ గాండ్లపర్తి గ్రామంలో గత కొన్ని నెలలుగా విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని సచివాలయంలో విద్యుత్ సిబ్బంది లేక విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు గ్రామస్తులే పరిష్కరించుకోవలసిన అవసరం వస్తుందని దీనివలన సమస్యలు ఎక్కువగా వస్తూనే ఉన్నాయని తెలిపారు మండల స్థాయి అధికారులకు సమస్యను ఎన్నిసార్లు తెలిపిన పట్టించుకోలేదని ప్రజా ప్రతినిధులు అధికారులు సమస్యలు పరిష్కరించి విద్యుత్ కోతలు లేకుండా పంటలు కాపాడాలని తెలిపారు .

## ఇల్లు కట్టుకోవడానికి లోన్ ఇప్పిస్తానని 6 లక్షల నగదు, ఐదు తులాల బంగారం కాజేసిన సతీష్.

**మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు విచారణ.**




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం నగరంలోని మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లక్ష్మీదేవి తన భర్త లక్ష్మీ నరసింహ స్వామి గుడిలో వాయిద్యం వాయిస్తూ ఉండేవాడని అప్పుడు పరిచయమైన సతీష్ తాను హెచ్డిఎఫ్సి బ్యాంకులో పనిచేస్తానని లోను ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి తమ వద్ద ఆరు లక్షలు తీసుకున్నాడని, ఇంకా షూరిటీ కోసం ఐదు తులాలు, బంగారం, కావాలని బంగారం తీసుకున్నట్లు మోసపోయామని తాము ఎన్నిసార్లు అడిగినా గత రెండు సంవత్సరాలుగా తమను మోసం చేస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు మూడవ పట్టణ సీఐ శాంతి లాల్ తెలియజేశారు.

## జర్నలిస్టుల సమస్య లపై తహశీల్దార్ కు వినతి



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సమ స్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర, జిల్లా కమిటీ పిలుపుతో చిలమ త్తూరు మండలంలోని స్థానిక పాత్రికేయులు మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందజే శారు. వృత్తిరిత్యా వచ్చే సవాళ్లను అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గుర్తింపు కార్డులు, ఆరోగ్య బీమా, నివాస స్థలాల కేటాయింపు వంటి డిమాండ్లను వినతిలో ప్రస్తావిం చారు. కార్యక్రమంలో పాత్రికేయులు పవన్ కుమార్, నరసింహ రెడ్డి, ఆంజనేయులు, విశ్వనాథ్, సురేంద్ర, బాలు, శంకర్ తది తరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై కూటమి ప్రభుత్వం దగా

**-సిపిఐ**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గతంలో స్మార్ట్ మీటర్లు కనిపిస్తే నారా లోకేష్ పగులకొట్టమని పిలుపునిస్తే.. చంద్రబాబు బాదుడే బాదుడు అంటూ ప్రచారాలు చేశారని.. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏం చేస్తోందని సీపీఐ నాయకులు నిలదీశారు. విద్యుత్ ఛార్జీల పెంపు, స్మార్ట్ మీటర్లు, అదానీతో ఒప్పందాలకు వ్యతిరేకంగా అనంతపురంలో సీపీఐ నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతపురం రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బళ్లారి బైపాస్ నందు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఐ అనంతపురం రూరల్ మండల సహాయ కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామక్రిష్ణ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ హాజరయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వం అదానితో చేసుకున్న విద్యుత్ ఒ?ప్పందాలను రద్దు చేస్తామని, వైసీపీ ప్రభుత్వంలో పెంచిన విద్యుత్ ఛార్జిలను తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకమని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం అదానీ చేసుకున్న సెకీ ఒ?ప్పందం వలన ప్రజల పై విద్యుత్ ఛార్జీల భారం పడుతోందన్నారు. స్మార్ట్ మీటర్లు కనిపిస్తే పగులకొట్టాలని నారా లోకేష్ పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ ఈ రోజు యథేచ్ఛగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు, లోకేష్ స్పందించి విద్యుత్ ఛార్జిలు తగ్గించాలని, అదానీతో ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యుత్ వైర్లను ముట్టుకున్నట్టేనని మల్లికార్జున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్, రైతు సంఘం జిల్లా నాయకులు పి. వన్నారెడ్డి ,వృత్తి దారుల సమాఖ్య నాయకులు పోతులయ్య యువజన సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ ,రాము తదితరులు పాల్గొన్నారు.

07



## 10న జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి.

**పుట్టపర్తి రూల్ మేజర్ న్యూస్ :** బలవంతపు భూసేకరణపై ఈనెల 10న విజయవాడలో జరుగుతున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి అనే ముద్దు పేరుతో 2013 భూ సేకరణ చట్టం అమల్లో ఉండగా దీనిని తుంగలో తొక్కి అడ్డగోలుగా పోలీసు సైన్యాన్ని ఉపయోగించి రైతు నుండి బలవంతంగా భూములను బదలాయింపు చేసుకుంటుందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఉపాధి అవకాశాల కోసం సాగునీటి ప్రాజెక్టుల కోసం భూముల సేకరిస్తే ఎవ్వరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు, కానీ అభివృద్ధి చాటున అవసరాలకు మించి భూమిని సేకరించడం ఆ భూములు లక్షల ఎకరాలు భూములు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ , రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ,శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా



ఉన్న షెడ్యూల్ పేరుతో బలవంతపు భూ సేకరణ చేస్తున్నారని.ఆయా ప్రాంతాల్లో ఉన్న ఈనెల 10వ తేదీన విజయవాడలో జరుగుతున్న సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఈ. ఎస్ వెంకటేష్, అధ్యక్షులు వెంకటేష్ సహాయ కార్యదర్శి గంగాధర్ ,జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత నారాయణ వెంకటరమణ, పెద్దన్న వెంకట లక్ష్మమ్మ రామలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేయాలి

### విద్యుత్ కార్యాలయం ముందు ధర్నాలో వామపక్షాల డిమాండ్



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకై, స్మార్ట్ మీటర్ల బిగింపు ద్వారా సామాన్య ప్రజల నడ్డి విరవడానికి తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వామపక్షాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ మంగళవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటిని దోపిడీ చేసే విధంగా అదాని సంస్థకు చెందిన విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించి, ప్రజలపై భారం మోపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. మోడి ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయిన అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపు ఒప్పందాలను చేసుకుందని విమర్శించారు. ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ నాయకులు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగుల గొట్టాలని పిలుపునిచ్చారని తెలిపారు. అయితే అధికారంలోకి వచ్చిన అదే టీడీపీ నాయకులు స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేయకుండా కొనసాగించి, ప్రజలను నిలువుదోపిడీ చేయాలని నిశ్చయించుకోవడం సిగ్గు చేటన్నారు. ఇది రాష్ట్ర ప్రజలను నమ్మకద్రోహం చేసినట్టు కాదా .. ఆలోచించుకోవాలని టీడీపీ నాయకులకు గుర్తు చేశారు. విద్యుత్ చార్జీలను పెంచబోమని సభలు, సమావేశాల్లో ఊదరగొట్టిన చంద్రబాబు అండ్ కో కూటమి ప్రభుత్వం సర్దుబాటు చార్జీల పేరుతో రూ.12,771 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడానికి సంసిద్ధం కావడం సమంజసమా? అని ప్రశ్నించారు. కావున గృహాలకు స్మార్ట్ మీటర్ల బిగింపు ఆలోచనను విరమించుకోవాలని, వాణిజ్య సముదాయాలకు అమర్చిన స్మార్ట్ మీటర్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున, సీపీఎం నాయకులు నాగరాజు, మధు, తిమ్మరాజు, శివకృష్ణ నాయక్, కొట్రేష్, రవి, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల డిమాండ్లు పరిష్కరించాలి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం తమ డిమాండ్లపై తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కి జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని ప్రతి ఒక్క జర్నలిస్టు డిమాండ్స్ డే లో పాల్గొని సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడం జరిగింది. అందులో భాగంగా మండలం కేంద్రంలోని తహశీల్దార్ కార్యాల యంలో ఆర్ఐ రామకృష్ణ రెడ్డి కి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సంద ర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ పత్రికా రంగంలో పనిచేస్తున్న పాత్రికేయులకు అక్రిడెషన్ కార్డులు మంజూరు చేయాలని, ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, పక్కా గృహాలు నిర్మించాలని, విద్యా వైద్యంతో పాటు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు వర్తించే విదంగా తగు చర్యలు తీసుకోవాలనే పాత్రికేలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో, రమణ, రమేష్, గంగాధర్, సోమశేఖర్, గంగు లప్ప, ఉత్తప్ప, దొడ్డెప్ప, మహేష్, ప్రకాష్,రెడ్డి, రవిచంద్ర, రమేష్, రామకృష్ణ, లక్ష్మీపతి,సురేష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మహిళ మృతి.



**మడకశిర మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన రత్నమ్మ(45) మంగళవారం గ్రామ పరిసర పొలాల్లో గొర్రెలు మేపుతున్న సమయంలో పిడుగు పడడంతో రత్నమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు రత్నమ్మకు భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు.



## నివాస గృహాలకు స్మార్ట్ మీటర్ల బిగింపు విరమించుకోవాలి

### సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన

**ఉరవకొండ, మేజర్ న్యూస్:** నివాస గృహాలకు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, నాయకులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని విద్యుత్తు కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ధరలు తగ్గిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రూ.15,485 కోట్ల సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై అదనంగా భారం మోపడం దారుణమైన చర్యగా విమర్శించారు. ప్రస్తుతం మరో రూ.12,700 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడానికి సిద్ధంగా ఉన్నట్లు గుర్తు చేశారు. ఇలాంటి చర్యలు తక్షణమే విరివించుకోవాలని తెలిపారు. స్మార్ట్ మీటర్ల బిగింపు అనంతరం దుకాణాలు, చిన్న పరిశ్రమలకు రెండు, మూడు రెట్లు, కొందరికి పదిరెట్లు చార్జీలను పెంచినట్లు చెప్పారు. మరో రూ.842కోట్ల భారాన్ని మోపడానికి ప్రభుత్వం ఈ ఆర్ సి అనుమతి కోరడం దుర్మార్గమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సభ్యులు మురళి, వీరాంజనేయులు, రామాంజనేయులు, సిద్ధప్ప, సీనప్ప, రామాంజనేయ నాయక్, సూర్యనారాయణ, కోవూరు రైతు సంఘం నాయకులు పెద్ద ముష్టూరు వెంకటేశులు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక




**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం పుట్టపర్తిలోని కార్మిక, కర్షక జిల్లా కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కామ్రేడ్ దాడల సుబ్బారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ క్రిష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఫిరంగి ప్రవీణ్ కుమా ర్ నీ ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సత్య సాయి జిల్లా కరువు బాధిత జిల్లా. ఇక్కడ ఉపాధి కూలీలు, వ్యవసాయ కూలీలు, పేదల సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయనీ ఈ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని, కార్మికుల హక్కుల పరిరక్షణకు, గ్రామీణ వ్యవసాయ కూలీల సంఘం ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గల సమస్యలపై కృషి చేస్తామన్నారు .ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహయ కార్యదర్శి గంగధర్ కమిటీ సభ్యులు, స్వర్ణ లత,వెంకటరాముడు, నారయణ,పెద్దన్న రామ లక్ష్మి,వెంకట లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమా గడువు 31వరకు పొడిగింపు

### చీకలగురికి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్లో నెలకొన్న తీవ్ర వర్షాభావం నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా గడువు ఆగస్టు 31వరకు పొడిగించిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. మండలంలోని చీకల గురికి గ్రామంలో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ రైతులు సాగుచేసిన కంది పొలాలను ఏవో రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం కంది పంట శాకీయ దశలో ఉందని, పంటను ఆకు తినే పురుగు ఆశిస్తే వేప నూనె 5 ఎం ఎల్ పిచికారి చేయాలని సూచించారు. ఖరీఫ్ రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ( పి ఎం ఎఫ్ బీ వై ) వాతావరణ పంటల బీమా పథకాలు అమలులో ఉన్నట్లు గుర్తు చేశారు. ఈ రెండు పథకాలకు ఆగస్టు 31వరకు ప్రీమియం చెల్లింపు గడువు పొడిగించారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బ్యాంకుల్లో రుణం తీసుకోని రైతులకు ఈ నెల 14 వరకు గడువు ఉన్నట్లు, రుణం తీసుకున్న రైతులకు ఆగస్టు 31 వరకు గడువు ఇచ్చినట్లు సూచించారు. గడువులోపు రైతులు ప్రీమియం చెల్లించి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్షావలి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆర్డిటి సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ ను పునరు ద్ధరించాలి




**లేపాక్షి, మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఐదు దశాబ్దాలకు పైగా పేదలు బడుగు బలహీన వర్గాలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థ సంబంధించి ఎఫ్ సి ఆర్ ఏ పునరు ద్ధరించాలని పలువురు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యా లయం వద్ద సేవ్ ఆర్డి టి పేరుతో నినాదాలు చేశారు. ఆర్ డి టి సంస్థ ఉమ్మడి జిల్లా లోని పేదలకు ఇంటి నిర్మాణాలు, పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదివించడానికి ఆర్థిక సాయం స్కూల్లో నిర్మాణం చేపట్టిం దన్నారు. ఖరీదైన వైద్యం సైతం పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి బత్తలపల్లి కళ్యాణదుర్గం ప్రాంతా లలో ఆసుపత్రిలు ఏర్పాటు చేసి వైద్య అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్ డి టి సంస్థ కు చెందిన ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్దించాలని డిమాండ్ చేశారు.



## ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు.ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం కనకనంపాడు గ్రామంలో పేదరికంతో బ్రాహ్మణుడు బచ్చలి హిమనేష్ కృష్ణ కుమార్ కు హార్ట్ ప్లాంటేషన్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ దృష్టికి రావడంతో వైద్య సహాయం కొరకు సేవా సంస్థ ఆధ్వర్యంలో 35 వేల రూపాయలు సంస్థ ప్రతినిధి వెంకట మోహన్ ద్వారా హిమనేష్ కుటుంబానికి మంగళవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ కన్వీనర్ శ్రీహరి వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, చంద్రశేఖర్, నాగభూషణరావు, శ్రీనివాసులు ట్రెజరర్ శ్రీ రంగయ్య, సభ్యులు వెంకట మోహన్, వెంకటయ్య, పెద్దయ్య, ఉమామహేశ్వరి మరియు మదన్మోహన్ పాల్గొన్నారు.

## ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులు అందజేత

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో ఓ కుటుంబానికి ఆర్థిక సాయం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పాత గుంతకల్లులోని గాంధీ నగర్ లో నివాసముంటున్న రమేష్ (32) మూడు రోజుల క్రితం మరణించడం జరిగింది. రమేష్ కి నాలుగు సంవత్సరాల పాప, మూడు నెలల బాబు ఒక చిన్న ఇంటిలో నివాసం ఉంటూ నిన్న రాత్రి కురిసిన వర్షాన్ని కూడా ఆ ఇల్లు కూడా శిథిలావస్థకు చేరుకోవడం అక్కడికి వెళ్లి వారి యొక్క పరిస్థితిని చూసిన తర్వాత చాలా బాధ అనిపించింది. మేము చేసే సహాయం చిన్నదైనప్పటికీ వారికే ఆసరాగా నిలవాలని మా సమితి సభ్యులకి కూడా అనిపించి ఆర్థిక సహాయము మరియు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా స్థానిక నాయకుల నుంచి గొప్ప నాయకుల వరకు నేను చేస్తున్న విజ్ఞప్తి ఒకటే ఎవరైతే నిజమైన లబ్ధిదారున్నారు వాళ్లకు సేవ చేయడమే నిజమైన రాజకీయం, కావున నేను గుంతకల్లు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న విషయమేమంటే బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ అండలేని వారికి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి ఆ నలుగురు సేవా సమితి అండగా తోడుగా మీ ఇంట్లో బిడ్డగా ఉంటానని తెలియజేస్తున్నామన్నారు.

## స్మార్ట్ మీటర్లపై వామపక్షాలు ఆందోళన




**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద మంగళవారం వామపక్షపార్టీలు ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్మార్ట్ మీటర్లు బిగించవద్దని అన్నారు.ఆనాడు చంద్రబాబు నాయుడు ఇక నుండి ఈ బాధలు ఉండదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికల హామీలు ఇచ్చి నేడు హామీని విస్మరించడం దారుణమన్నారు. యువగలం పాదయాత్రలో లోకేష్ స్మార్ట్ మీటర్లు పగలగొట్టండని అన్నారు..నేడు అదే స్మార్ట్ మీటర్లు ఇంటింటికి బిగిస్తున్నారని లోకేష్ ప్రజలు నమ్మకద్రోహం చేశారని .స్మార్ట్ మీటర్లు పేరుతో ప్రజలను దోచుకోవడానికి పాలకులు కోరుకుంటున్నారని, అదాని కంపెనీ రాష్ట్రంలో రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, దీనివల్ల రాష్ట్ర ప్రజల నెత్తి మీద 14 వేల ఎనిమిది వందల కోట్ల రూపాయలు అదనపు భారంమోపడానికి చూస్తున్నారు అన్నారు ప్రతిపక్ష హెూదాలో ఉన్నప్పుడు, స్మార్ట్ మీటర్లు అమర్చితే పగలగొట్టండంటూ బహిరంగ సభల్లో ఉదరగొట్టారన్నారు.రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వైసీపీ పంథానే ఎన్డీయే కూటమి అవలంభిస్తోందన్నారు. స్మార్ట్ మీటర్లు అమరిస్తే ప్రజలపై ఆర్థికభారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్ఛార్జి లను, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ శాఖాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రహీం, తరి మెల నాగిరెడ్డి రైతు వ్యవసాయ కూలీ సంఘం జిల్లా నాయకులు గజ్జల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు ఆదాని చీకటి ఒప్పందమే

### ఇళ్ళకు స్మార్ట్ మీటర్లు బిగింపు వద్దు

### సిపిఎం కార్యదర్శి కోరి నాగరాజు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** నివాస ఇల్లులకు స్మార్ట్ మీటర్లు బిగించరాదని, పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని స్థానిక విద్యుత్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోరి నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించే విధంగా ఆదానీ విద్యుత్ స్మార్టు మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నారు. మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపు ఒప్పందాలు చేసుకుని, అదాని సంస్థకు టెండర్లను కట్టబెట్టి, భారీ కుంభకోణానికి పాల్పడింది అన్నారు. అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని మీకు గుర్తు చేస్తున్నామన్నారు. ఆనాడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన మీరు, ఈనాడు మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వటంతో పాటు, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను రద్దు చేయకుండా వాటిని కొనసాగించడం రాష్ట్ర ప్రజలకు నమ్మకద్రోహం చేయడమే అవుతుంది. విద్యుత్ భారాలను తగ్గిస్తామని ఎన్నికల్లో మీరు హామీ ఇచ్చారు. కానీ, సంవత్సరంలో రూ. 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు ఛార్జీలను అదనంగా మోపారు.



ఇప్పుడు మరో రూ.12,700 కోట్లు భారం వేయడానికి సిద్ధం చేసింది. మొత్తం 4రకాల సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఏ) వసూలు చేస్తున్నారు అన్నారు. దీనితో బిల్లులు అధికంగా వస్తున్నాయి. స్మార్ట్ మీటర్లు బిగించిన అనంతరం షాపులు, చిన్నపరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి 10రెట్లు ఛార్జీలు పెరిగాయి. మరో రూ.842 కోట్ల భారాలు మోపడానికి ఈఆర్సి ప్రభుత్వాన్ని అనుమతి కోరింది అన్నారు. అందుకే ఆదానీ స్మార్ట్ మీటర్లు, విద్యుత్ వినియోగదారులకు నష్టం, ఇళ్ళకు స్మార్ట్ మీటర్ బిగించడాన్ని ఆపాలి, పాత మీటర్లనే కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతినే అమలు చేయాలని, గృహాలకు స్మార్టు మీటర్లు పెట్టవద్దని, షాపులు, సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, సర్దుబాటు ఛార్జీలు పూర్తిగా రద్దు చేసి బిల్లులు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు, కాకడి సర్మాసు, మహబూబ్ బాషా, ఫక్రుద్దీన్, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ స్మార్ట్ మీటర్లతో ప్రజల జీవన ప్రమాణాలు దివాలా

### ఆదాని సంస్థ తో విద్యుత్ ఒప్పందాన్ని తక్షణం రద్దు చేసు కోవాలి

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షానవాజ్

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ఇళ్ళకు, వ్యాపార సముదాయాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల ను బిగించి కరెంటు బిల్లులు వసూలు చేయడం అనేది ప్రజల జీవన ప్రమాణాలను దివాలా తీస్తుందని కదిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కె ఎస్ షానవాజ్ విమర్శించారు. మంగళవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ స్మార్ట్ ఫోన్ మాదిరిగా విద్యుత్ వినియోగదారులు ముందస్తుగా రీచార్జ్ చేసుకోవాలనే విధానం చాలా ప్రమాదకరమని ఆరోపించారు.ఈ ప్రక్రి యలో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఒక్కో రేటు నిర్ణయిం చారని, ఇది ప్రజలను దోపిడీ చేయడమేనని కావున రాష్ట్ర ప్రభు త్వం విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడం తక్షణం ఆపాలని, గతంలో ఆదాని సంస్థ తో జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం చేసు కున్న విద్యుత్ ఒప్పం దాన్ని టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తోందని, ఒప్పందాన్ని తక్షణం రద్దు చేసుకోవాలని లేదంటే ప్రజల ఆగ్రహానికి గురవుతారని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో కదిరి పట్టణ అధ్యక్షుడు అల్లాబకాష్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి జైనుల, జబివుల్లా , సుహేల్, సుహేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి సుపరిపాలన కార్యక్రమం చేపట్టిన బొమ్మన ఓబిరెడ్డి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని ఉల్లికల్లు,ఉల్లికంటిపల్లి గ్రామాలలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు వివరించినట్లు బిజెపి మండల అధ్యక్షులు ఓబిరెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. 2014లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టాక దేశంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుక వచ్చారని తెలిపారు. మోడీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టారని తెలిపారు.నేరుగా ప్రజలకే పథకాలు అందేలా చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచే వచ్చే ప్రతి పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓబులేష్ యాదవ్, మానవతి వెంకటయ్య ,మల్లెల శ్రీనివాసులు పాల్గొన్నారు.




## తల్లిపాల వారోత్సవాల పై ర్యాలీ

**తలుపుల, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తలుపుల మండల కేంద్రంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న 1 వ అంగన్వాడి నందు మంగళవారం తల్లిపాల వారోత్స వాల పై ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కదిరి సిడిపిఓ రాధిక హాజర య్యారు. సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లిపాల వారోత్స వాలు వారం రోజులు పాటు నిర్వహిస్తు న్నారని తెలిపారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగించాలని బిడ్డకు ఆరు నెలలపాటు తల్లిపాలు తాపిం చాలని ఏ ఇతర ద్రువ పదార్థాలు తాగించకూడదని తల్లులకు సూచిం చారు. ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్ దీప, అలివేలమ్మ, అంగన్వాడి కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి...వైకాపా డిమాండ్



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని ఆకులేడు,మదిరేపల్లి, లోలూరు గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వ హించినట్లు వైకాపా మండల కన్వీనర్ పూల ప్రసాద్ తెలియజేశారు.వైకాపా నాయకులు,కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాన్ని వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైకాపా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శింగనమల నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏన్నికలలో ఇచ్చిన హామీలను మరియు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చాక హామీలను నెరవేర్చలేక ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు,అభివృద్ధిని గాలికి వదిలేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి,మాజీ సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు,తరిమెల భాస్కర్ రెడ్డి,మదిరేపల్లి రవీంద్రా రెడ్డి,సర్పంచులు గుజ్జల వెంకట్రాముడు, రామాంజనేయులు, నల్లపరెడ్డి, మైనార్టీ నాయకులు నూర్ మహమ్మద్ ,మర్తాడు అలీభాష, నాయకులు మల్లికార్జున రెడ్డి, బోయనాగ,శరత్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, వీరాంజి, గురుమూర్తి రెడ్డి, జగన్ రెడ్డి, తిరుపతయ్యా, రమణారెడ్డి, అమరనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## పంటల సాగుపై రైతు శిక్షణా కార్యక్రమం

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆత్మ కమిటీ వారి ఆధ్వ ర్యంలో మంగళవారం రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కదిరి ఏడిఏ సనావుల్లా హాజరై.. మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం లో రైతులు అందరూ తప్పకుండా పాల్గొని పంటలు సాగు విధానంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ముఖ్యంగా వ్యవసాయ సంక్షేమ పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటలు నమోదు పలు అంశా లను తెలియజేశారు. అనంతరం మొక్క జొన్న పంటను పరిశీ లించి అధిక దిగుబడి సాధించడానికి పలు సూచనలు సలహాలు అందించారు. పచ్చి రొట్ట, ఎరువులు వలన ఉపయోగాలు నానో యూరియా వాడకం గురించి తెలియ పరిచారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి భారతి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొ న్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన ర్యాలీ




పామిడి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ పంచాయతీరాజ్ శాఖ, సచివాలయ అధికారులు, ఉద్యోగులు పామిడిలో మంగళవారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధులలో మైక్ ద్వారా వాట్సాప్ సేవలను వివరించారు. ప్రస్తుతం 200 సేవలను 700 సేవ లకు పొడిగించడం జరిగిందని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ప్రజలు సద్వి ని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయం అధికా రులు, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

-మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో కన్వీనర్ పంపు కొండప్ప



రాప్తాడు మేజర్ న్యూస్ :గ్రామాల్లో రైతుల సమస్యలను రెవెన్యూ సిబ్బంది వెంటనే పరిష్కరించాలని తెదేపా మండల కన్వీనర్ పంపు కొండప్ప అన్నారు మంగళవారం మండల పరిధిలోని గాండ్లపర్తి, కొత్తపల్లి గ్రామాల్లో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ముందుగా ప్రజల నుండి వినతుల స్వీకరించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా మండలంలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం నిర్వహిస్తున్నదని దీని ద్వారా గ్రామస్థాయి సమస్యలను నాయకులు అధికారులు సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల్లో 150 వరకు వినతులు వచ్చాయని వెంటనే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , సొసైటీ అధ్యక్షులు గోపాల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట , గంగలకుంట రమణ , క్లస్టర్ నారాయణస్వామి , రాము సర్పంచ్ నరేష్ , తెదేపా నాయకులు నారాయణస్వామి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు .

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా



కూడేరు మేజర్ న్యూస్: .రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీ లు తగ్గిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అనంతరం . సంవత్సరంలోనే 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు చార్జీలను అదనంగా మోపారు. ఇప్పుడు మరో 12,700 కోట్లు భారాన్ని వేయడానికి సిద్ధం చేసిందని సిపిఐ తాలూకా . కార్యదర్శి జె మల్లికార్జున.. ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి రాయుడు లు మండిపడ్డారు మంగళవారం వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ సబ్స్టేషన్ ముందు సిపిఐ మండల కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ.స్మార్ట్ మీటర్లు బిగించడముతో షాపులు, చిన్న పరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి పదిరెట్లు చార్జీలు పెరిగాయన్నారు. మరో మరో 842 కోట్ల భారాన్ని మోపడానికి ఈ ఆర్ సీ అనుమతి కోరింది అన్నారు మీటర్లకు అయ్యే ఖర్చు పదివేల- 17 వేల వరకు 93 నెలల పాటు (ప్రతి నెల బిల్లులో కలిపి ) మనపై మోపడం మరింత దారుణమన్నారు. అధిక విద్యుత్ వినియోగించే సమయాలలో అధిక రేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయం. ప్రీ పెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుందన్నారు. కరెంట్ బిల్లు ఆన్లైన్లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారీతనం ఉండదని మనవి చేస్తున్నాం. అందుకే ఆదరణ స్మాట్ మెటల్ విద్యుత్ వినియోగదారులకి నష్టం,కలగతోందన్నారు సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఇండ్లకు స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఆపాలి, పాత మీటర్లను కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతిని అమలు చేయాలి, గృహాలకు స్మాట్ మీటర్లు పెట్టవద్దని, షాపులకు సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, చార్జీలు పూర్తి రద్దు చేసి బిల్లులు తగ్గించాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇన్చార్జి ఏఈకి అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకాఉపాధ్యక్షులు మంచినీళ్ల వరప్రసాద్ మండల సహాయ కార్యదర్శి. ముల్రాయుడు రైతు సంఘం మండల కార్యదర్శి రమణ సీనియర్ నాయకులు శ్రీరాములు వెంకటేష్ రామ్ బీమప్ప తాలూకా కమిటీ సభ్యులు నారాయణమ్మ అశ్వత్తమ్మ ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి సంజప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి





అనంతపురం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ ఆదేశాల రాష్ట్రంలోనే అన్ని జిల్లాల మరియు తాలూకా కార్యవర్గ సభ్యులు తలపెట్టిన రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అన్న కార్యక్రమం అనంతపురం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపి కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రాంగణంలో పంచాయతీ రాజ్ ఉద్యోగుల క్యాంటీన్ నందు ఉద్యోగుల సమస్యలపై చర్చించుకొనుట జరిగినది ప్రధానంగా చర్చించిన విషయాలు మనకు ప్రభుత్వం నుండి రావలసిన నాలుగు డిఏలు పి ఆర్ సి కమిటీని వేయుట, మధ్యంతర భృతి కల్పించుటకు ప్రభుత్వాన్ని విన్నవించుట గురించి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వివిధ వర్గాల నుండి సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కార దిశగా ప్రయత్నం చేయుట గురించి చర్చించుటకు గాను సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గోపికృష్ణతోపాటు జిల్లా కార్యదర్శి ఎస్ రాము నాయక్ సిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ రాష్ట్ర కార్యదర్శి బి సాంబశివమ్మ ,హనుమంతు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ , ఆర్గనైజ్ సెక్రెటరీ నాగరాజు, చంద్రశేఖర్, సిటీ బాడీ ప్రెసిడెంట్ రఫీ గారు సిటీ వైస్ ప్రెసిడెంట్ ఆయుష్ సుధాకర్, శ్రీనివాసులు, సిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, పాల్, నగేష్, నాగార్జున, శ్రీనివాసులు, ఈశ్వరయ్య, తిమ్మరాజు మరియు జిల్లా పరిషత్ కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా కార్యవర్గ సభ్యులు, సిటీ కార్యవర్గ సభ్యులు జిల్లా పరిషత్ నందు పనిచేయు ఉద్యోగులు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభా వంతుల పిల్లలకు మెడికల్ అసెస్మెంట్ క్యాంప్



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని భవితా సెంటర్ లో మంగళవారం అలింకో వారు ప్రత్యేక విభిన్న ప్రతి భవంతుల పిల్లలకి మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ బాబు, కదిరి మండల ఎంఈఓ లు చిన్నకృష్ణ, ఓబులరెడ్డి, ఓడిసి మండలం ఎంఈఓ రమణ హాజర య్యారు. జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు సేవ చేయడం దేవుడిచ్చిన వరం లాగా భావించండి బరువుగా తీసుకో కండి అని చెప్పడం జరిగింది. దీనితోపాటు ప్రభుత్వం తరఫున స్టేట్ గవర్నమెంట్ గానీ సెంట్రల్ గవర్నమెంట్ నుంచి గాని ఎన్నో పథకాలను, వారికి ఉపయోగపడే ఉపకరణాలను అందజే స్తుందని వాటిని సద్వినియోగ పరుచుకోవాలని పిల్లల యొక్క వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఎంఈఓ మాట్లాడు తూ స్కూల్ తరఫున నుంచి కూడా పిల్లలకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ రకరకాల అలవెన్స్ ని కల్పిస్తాయని ఇలా క్యాంపులు పెట్టినప్పు డు ప్రతి ఒక్కరు హాజరవ్వాలన్నారు. ఆ పిల్లలకు వచ్చే ఉపకరణాలు వినియో గించుకోవాలని సూచించడం జరిగింది. ఈ క్యాంపు కదిరి భవిత సెంటర్లో జరిగింది దీనికి కదిరి ఓడిసి,నంబుల పూల కుంట, గాండ్లపెంట, తలుపుల, తనకల్లు, నల్లచెరువు, అమ డగూరు, ముదిగుబ్బ మండలాల భవిత సెంటర్ ఉపాధ్యా యులు, అలింకో డాక్టర్ లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి

### కమిషనర్ కు ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుల వినతి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం మున్సిపల్ కార్పొరేష న్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో నియమితులైన ఎస్సీ మున్సిపల్ వర్కర్లు, సర్వీసులో ఉండగానే మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాల రూపంలో ఉద్యోగాలు ఇవ్వాలని, సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్స్ వీలైనంత త్వరగా సహాయం చేయాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుల కుటుంబాలు ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయని, జీవనోపాధి కోల్పోయి నిరాశకు లోనవుతున్నా యని వివరించారు. కుటుంబాలకు న్యాయం చేకూర్చే విధంగా కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కమిషనర్ స్పందిస్తూ విషయాన్ని సానుకూలంగా పరిగణించి, త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామంటూ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ సి. తిరుపాల్, సంఘ అధ్యక్షుడు ఎం. అజయ్ బాబు, ఉపాధ్యక్షులు కేఆర్. సురేష్, వి. నరసయ్య, శశిభూషణ్, రామంజి తదితరులు పాల్గొన్నారు.



## వర్షం కోసం గాడిదకు పూజలు ఊరేగింపు కార్యక్రమం

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలం పెద్దమట్లగొంది గ్రామంలో వర్షం కోసం గాడిదకు పూజలు చేసి భక్తి శ్రద్ధలతో గ్రామ పురవీధులలో భజనతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు, గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో దాదాపుగా మూడు నెలల నుంచి వర్షాలు లేకపోవడంతో గతంలో విరాటపర్వం కార్యక్రమం నిర్వహించామన్నారు. వర్షాలు పడకపోవడంతో ఒక గాడిదను తమ గ్రామానికి తీసుకవచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామం చుట్టూ ఊరేగింపు చేశామని తెలిపారు .దీంతో వరుణదేవుడు కనికరిస్తారనే నమ్మకం ఉందన్నారు. దశాబ్దాల కాలం నుంచి ఈ పద్ధతిని కొనసాగుతున్నదని తెలిపారు. వర్షం రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా నీరు చెరు వులకు, కుంటలుకు తరలించడానికి సర్వే. మనోహర్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల రైతాంగ వినతి మేరకు పరిటా ల శ్రీరామ్ ఆదేశాలతో మండల పరిధిలోని ఎన్ఎస్పి కొట్టాల సమీ పానగల హంద్రీనీవా కాలువ నీటిని మండల పరిధిలోని పలు చెరువులకు కుంటలకు తరలించ డానికి మంగళవారం ప్రాథమిక సర్వే నిర్వ హించినట్లు తెలుగు దేశం పార్టీ కష్టాలు ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. వర్షాభావ పరిస్థితి కలిగి, సరియైన సాగునీటి వనరులు లేని ముది గుబ్బ మండల పరిధి లోని పలు చెరువుల ఆయకట్టు స్థిరీకరిం చడానికి, చెరువులకు అవసరమైన స్థాయిలో సాగునీరు అందించ డానికి హంద్రీనీవా నీటిని తరలించడానికి పరిటాల శ్రీరామ్ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. మండల రైతాంగ సంక్షేమం కోసం పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు హంద్రీనీవా నీటిని చెరువులకు గుంట లకు సరఫరా చేయ డానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గతం లో బుక్కపట్నం మండలం చింతల య్యగారి పల్లి సమీ పాన గల హంద్రీనీవా కాలువ నుండి నీటిని సరఫరా చేయడానికి ప్రాథమిక సర్వే నిర్వ హించడం జరిగింద న్నారు. ఈ కాలువ నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు, నిర్మాణంలో అధిక వ్యయప్రయాసలకు గురికావాల్సి వస్తుంద ని గుర్తించడం జరిగిం దని, ప్రత్యామ్నా యంగా ఎన్ఎస్పి కొట్టాల సమీపానగల హంద్రీనీవా కాలువ నుండి నీటిని సరఫరా చేయడానికి హంద్రీ నీవా ఇంజనీర్ల, ఇరిగేషన్ ఇంజనీర్లతో కలిసి ప్రత్యేకంగా ప్రాథమిక సర్వే నిర్వహిం చామన్నారు.



గతంలో గుర్తించిన ప్రాంతం నుండి అధికవ్య ప్రయాస లకు, ఆలస్యానికి గురికావాల్సి వస్తుం దని ఆలోచనతో ప్రత్యామ్నాయంగా ఈ కాలువ నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు, మంగళవారం ఎన్ఎస్పి కొట్టాల నుండి సత్రం కుంట వరకు అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరిగిందని వీటిపై హంద్రీనీవా అధికా రులు, మైనర్ ఇరిగేషన్ అధికారు లతో చర్చించి ప్రత్యేక నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందిం చడం జరుగుతుం దన్నారు. ఈ కాలువ నిర్మాణం కారణంగా ప్రభుత్వానికి వ్యయం తగ్గడంతో పాటు సత్వరమే కాలువ నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హంద్రీ నీవా డీఈఈ ప్రసాద్ రావు, ఏ ఈ ఈ షబా నా, మైనర్ ఇరిగేషన్ ఏఈ గురు ప్రసాద్, పలువురు తెలు గుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు, విద్యార్థినులకు శక్తి యాప్ ఒక భద్రత కవచం






**హిందూపురం మేజర్ న్యూస్:** మహిళలకు, విద్యార్థినీలకు శక్తి యాప్ ఒక భద్రత కవచం లాంటిది శక్తి యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఒకటవ పట్టణ పోలీసులు కోరారు. పట్టణంలోని మేలాపురం దీప్తి పాఠశాలలో మంగళవారం శక్తి యాప్ పై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారుల భద్రత రక్షణ కోసం పోలీస్ శాఖ శక్తి యాప్ ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. సెల్ ఫోన్ లో ప్లే స్టోర్ ద్వారా శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుంటే నిరంతరం ఓ సోదరుడు మీ వెన్నంటే తోడుగా ఉన్నట్లేన్నీ పేర్కొన్నారు. చిన్నారులు అదృశ్యమైతే ఆచుకు కనుగొనేందుకు వారి పేరు వయసు చివరిసారిగా చూసిన లొకేషన్ ఫోటోతో వివరాలు అప్లోడ్ చేస్తే పోలీసులు స్పందించి చర్యలు తీసుకుంటారు. డయల్ 100 డయల్ 112 నెంబర్లకు యాప్ ద్వారా నేరుగా కాల్ చేయవచ్చు అన్నారు. ఏడవ తరగతి విద్యార్థిని వైష్ణవి మాట్లాడుతూ తమ మొబైల్, ఇంట్లో ఫోన్లో శక్తి యాప్ ను ప్లే స్టోర్ ద్వారా ఏ విధంగా డౌన్లోడ్ చేసుకోవాలో, యూట్యూబ్లో యాప్ యొక్క ఉపయోగాలు గురించి వివరించింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ సుధాకర్, కొల్లప్ప, రమాదేవి, ఉపాధ్యాయ సిబ్బంది అబ్రహం కుట్టి, లూజీ, దీపు, షాజి, మెర్సీ షాజీ పాల్గొన్నారు.



## సమాజ శ్రేయస్సు కోరే విలేకరుల సమస్యలు పరిష్కరించండి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు చేపట్టే ప్రజా వ్యతిరేక విధా నాలకు, సమాజంలో జరిగే అక్రమాలు దౌర్జన్యాలు అన్యా యాలకు వ్యతిరేకంగా నిరుస్తూ సమాజ శ్రేయస్సు కు కృషి చేసే పత్రిక విలేకరుల సమస్యలు పరిష్కరిం చాలంటూ మంగళ వారం స్థానిక తహసీల్దార్ నారాయణ స్వామికి మండల విలేకరులు వినతిపత్రం అందజే శారు. అరకొర వేతనాలు, సౌకర్యాలు, అభద్రత నడుమ ప్రజా సంక్షేమం, సమాజ హితం కోసం శ్రమ పడే విలేకరుల సంక్షేమానికి భద్రతకు ప్రభుత్వం అండగా నిలవాలని, విలేకరులపై జరిగే దాడుల నుండి రక్షణ కల్పించాలని, అర్హులైన ప్రతి విలేఖరికి ప్రభుత్వం క్రొత్త అక్రిడేషన్లు, ఇంటి పట్టాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని, అలాగే పలు రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధంగా విలేకరులకు పింఛన్ సౌకర్యం, ఉచిత విద్యా వైద్యా సౌకర్యాలు, విలేకరుల పిల్లలకు ఉచిత విద్య సౌకర్యం కల్పిం చాలని, విధి నిర్వహ ణలో ఎదురయ్యే అవరోధాలను తొలగించడానికి తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలకు చెందిన విలేకరులు నాయు డు, కుతుబుద్దీన్, సూరి, జయప్రకాష్ , నరసింహారెడ్డి, రాజేష్, దొడ్డప్ప, నరేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.